తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక





సంపుటి : 02 సంచిక : 106 , అసోసియేట్ ఎడిటర్: పేజీలు : 08, వెల రూ. 4 /- శనివారం -21 - సెప్టెంబర్ - 2024


## ఐదేళ్లు నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది

- తిరుమల లడ్డూ వివాదంపై రమణ దీక్షితులు ఏమన్నారంటే..!
- తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి
- కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని ఆవేదన



2

## చౌకబారు రాజకీయాలు..

రాహుల్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు..

- బీజేపీపై మండిపడిన ప్రియాంక గాంధీ
- ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు



## భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన

- మరో రెండు రోజుల్లో మోదీ అమెరికాలో పర్యటన
- అమెరికాలో మోదీ హిస్టారికల్ ఈవెంట్.. భారీగా జరుగుతున్న సన్నాహాలు
- మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా మోదీ న్యూయార్క్‌లోని నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ఈవెంట్‌కు హాజరు



2

## తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదు



2లో

- వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...
- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు
- సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరు
- జగన్ హయాం నాటి కాంట్రాక్టర్లే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల

# ఓటుకు నోటు కేసు
# రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

- బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు
- కేసు విచారణను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ జగదీశ్‌రెడ్డి పిటిషన్
- హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా అని సుప్రీం ప్రశ్న
- రేవంత్‌రెడ్డి దర్యాప్తును ప్రభావితం చేశారనడానికి ఆధారాలు లేవన్న న్యాయస్థానం
- అపోహలతోనే పిటిషన్ దాఖలు చేశారని పిటిషనర్‌కు మొట్టికాయలు



హైదరాబాద్: ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం మిగతా..2లో

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన



- కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన విరమణ.. కీలక ప్రకటన!
- శనివారం నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని ప్రకటన
- బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం విద్యార్థుల నిర్ణయం
- వైద్య విద్యార్థుల పలు డిమాండ్లను అంగీకరించిన బెంగాల్ సర్కార్

## చంద్రబాబుది 100 రోజుల పాలన కాదు..
# 100 రోజుల మోసం

### నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ

- దశాబ్దాలుగా జరుగుతున్న పద్దతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోంది
- ఒక ముఖ్యమంత్రి ఇలా అబద్ధాలు ఆడటం ధర్మామేనా అని విమర్శలు
- తిరుమల లడ్డూ వ్యవహారంపై మాజీ సీఎం జగన్ స్పందన




అమరావతి: దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన తిరుమల లడ్డూ వ్యవహారంపై ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందనేది ఒక కట్టు కథ అని కొట్టిపారేశారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్దతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే మిగతా..2లో

## అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ..



హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీ.. ఫోర్త్ సిటీ పేరిట రేవంత్ సర్కార్ పేదల భూములపై కన్నేసింది. ఫోర్త్ సిటీ మాటున వేల ఎకరాలు గుంజుకునేందుకు కసరత్తు మొదలు పెట్టింది కాంగ్రెస్ సర్కార్. అడ్డగోలు అలైన్‌మెంట్‌తో.. పేదల అనుమతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీరుపై బాధిత గ్రామాల ప్రజలు, రైతులు కన్నెర్ర జేస్తున్నారు. అయితే రంగారెడ్డి జిల్లా వెల్దండ, మాడ్గుల మండలాల్లోని కుందారం భూములపై అరాచకకాండ రాజ్యమేలుతున్నదని నమస్తే తెలంగాణ దినపత్రిక ఒక ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన మిగతా..2లో

## తిరుమల లడ్డూ వ్యవహారంపై
## సమగ్ర నివేదిక ఇవ్వండి...



తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వరుడి దివ్య ప్రసాదం లడ్డూ తయారీలో స్వచ్ఛమైన నెయ్యి స్థానంలో, జంతువుల కొవ్వు కలిపిన కల్తీ నెయ్యి వాడుతున్నారని సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలతో రాజకీయంగా అగ్గి రాజుకుంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. కల్తీ నెయ్యి ఆరోపణలపై వైసీపీ హైకోర్టును కూడా ఆశ్రయించింది. ఈ క్రమంలో, సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై మంత్రులు, అధికారులతో ఈ మధ్యాహ్నం సమీక్ష నిర్వహించారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ఆదేశించారు. నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు.






## తెలంగాణలో రుణ మాఫీ పేరుతో
# రైతులకు కాంగ్రెస్ టోకరా

- అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్.. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ గతంలోలా లేదు కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించింది
- దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నది
- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచింది



వార్ధా: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే మిగతా..2లో

## ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. తిరుమలలో ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని వాపోయారు. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదని చెప్పారు. దీంతో గత ఐదు సంవత్సరాలు నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయిందని ఆదేదన వ్యక్తం చేశారు. నెయ్యి పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ రిపోర్టులు చూశానని రమణ దీక్షితులు తెలిపారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని అన్నారు. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదని చెప్పారు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. దీనికోసం సీఎం ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని రమణదీక్షితులు చెప్పారు.

# చౌకబారు రాజకీయాలు..

ఢిల్లీ: లోక్ సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి రెండు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఆ లేఖపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంకో లేఖ రాశారు. అందులో రాహుల్‌ను విఫల నాయకుడిగా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడిని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తోందని నడ్డా ఆక్షేపించారు. యువరాజు ఒత్తిడితో కాంగ్రెస్ 'కాపీ పేస్ట్' పార్టీగా మారిందంటూ ఖర్గేకు రాసిన లేఖలో జేపీ నడ్డా పేర్కొన్నారు. "ఖర్గే లేఖలో రాహుల్ సహా మీ నాయకుల అకృత్యాలను ఉద్దేశపూర్వకంగా మరిచిపోయినట్లు అనిపిస్తుంది. ఆ విషయాలను మీ దృష్టికి వివరంగా తీసుకురావాలని భావించా.. దేశంలోని పురాతన రాజకీయ పార్టీ ప్రస్తుతం యువరాజు రాహుల్ గాంధీ ఒత్తిడితో కాపీ పేస్ట్ పార్టీగా మారిపోవటం బాధాకరం"అని నడ్డా పేర్కొన్నారు.

చౌకబారు రాజకీయాలు.. ఈ లేఖపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "ప్రధాని మోదీకి ఖర్గే లేఖ రాశారు. ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు. బదులుగా ఆయన జేపీ నడ్డా ద్వారా చౌకబారు ప్రత్యుత్తరం రాసి పంపారు. 82 ఏళ్ల సీనియర్ నేతను అగౌరవపర్చాల్సిన అవసరం ఏముంది. ప్రశ్నలు అడగడం, మాట్లాడటం ప్రజాస్వామ్యం సంప్రదాయం. సమాజంలో కూడా గౌరవం, మర్యాద వంటి విలువలకు ఎవరూ అతీతులు కాదు. ఖర్గే లేఖకు స్వయంగా సమాధానం ఇచ్చిఉంటే మోదీకి గౌరవంగా ఉండేది. ప్రజల దృష్టిలో ఆయన గౌరవం మరింత పెరిగేది. ప్రభుత్వంలో అత్యున్నత పదవుల్లో ఉన్న నాయకులు ఇలాంటి సంప్రదాయాలను తిరస్కరించడం విచారకరం" అని ప్రియాంక మండిపడ్డారు.

## తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదు

తిరుపతి: ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నివేదికను బయట పెట్టారా? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు నివేదిక గురించి మాట్లారా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశంపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై రాష్టర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# హరియాణా కాంగ్రెస్ పార్టీదే..

న్యూఢిల్లీ: ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని.. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి 164 సీట్లు గెలుస్తుందని.. వైసీపీ 11 సీట్లకే పరిమితం అవుతుందని అత్యంత కచ్చితంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచిన కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి హరియాణా ఎన్నికలపైనా తమ అంచనాలను వివరించారు. వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. హస్తం పార్టీకి 100% విజయావకాశాలు ఉన్నాయని తమ సర్వేలో వెల్లడైనట్లు చెప్పారు. హరియాణా సహా రా బోయే మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ వందకు వంద శాతం ఓడిపోతుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాలలో బీజేపీని మునిగిపోతున్న టైటానిక్‌గా అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కిరణ్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. హరియాణాలో పోటీ చేసే ప్రతి మూడు స్థానాల్లో బీజేపీ రెండింటిలో ఓడిపోతుందని తెలిపారు. రైతులు, జాట్‌లు ఆ పార్టీపై వ్యతిరేకంగా ఉన్నారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కాంగ్రెసకు కలిసి రానుందని వివరించారు. హరియాణాలో కాంగ్రెసతో పొత్తు పెట్టుకోకపోవడం ఆమ్‌ఆద్మీ పార్టీకి నష్టం చేకూర్చనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌కు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. హరియాణాలో బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రెబల్ అభ్యర్థులు గుబులు రేపుతున్నారు. టికెట్ దక్కకపో వడంతో పలువురు ప్రముఖులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.

## ఓటుకు నోటు కేసు రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

మొదటి పేజి తరువాయి

అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన

కోల్‌కతా : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన ఆర్‌జీ కర్ వైద్య విద్యార్థులు 41 రోజుల తర్వాత ఆందోళన విరమించారు. రేపటి (శనివారం) నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని తెలిపారు. బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం వైద్య విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం మమతా బెనర్జీతో వారి చర్చలు సఫలం కావడంతో విద్యార్థులు నిరసనలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. వారి పలు డిమాండ్లకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీనిలో భాగంగా కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను తప్పించి ఆయన స్థానంలో మనోజ్ కుమార్ వర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్త్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించడం జరిగింది. ఇక వైద్య విద్యార్థులు రెండో దఫాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బుధవారం భేటీ అయ్యారు. అనంతరం తమ ఆందోళన విరమణ ప్రకటన చేశారు. "మా నిరసన విరమిస్తున్నాం. ఈ కేసును త్వరగా విచారించాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం సీబీఐ ఆఫీస్‌కు ర్యాలీ చేపడుతున్నాం. వరదల కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. రోగులకు వైద్య సేవలు అందించడానికి శనివారం నుంచి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాం. అత్యవసర సేవల్లో పాల్గొంటాం. అయితే, కోల్‌కతాలోని అన్ని మెడికల్ కాలేజీల వద్ద ధర్నా మంచాస్ అలాగే కొనసాగుతాయి" అని ఓ డాక్టర్ చెప్పుకొచ్చారు.

# జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ

న్యూఢిల్లీ: 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రనిచేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల ని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామమన్నారు. జమిలి ఎన్నికల విషయంలో కేబినెట్ నిర్ణయంపై దేశవ్యాప్తంగా చర్చకు ప్రోత్సహించడం, జమిలి ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే దీనికి సహకరిస్తాయనే విశ్వాసం తనకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతున్నందున.. కోడ్ అమల్లో ఉండటం తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ధ్వని కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌ల కారణంగా ప్రజ లకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమి లి ఎన్నికల ద్వారా జాతీయ అంశాలతోపాటుగా, ప్రాంతీయ సమస్యలపైనా సమానస్థాయిలో చర్చ జరుగుతుందని తెలిపారు. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల నిరాసక్తత పెరిగి.. ఓటరుశాతం తగ్గటం స్పష్టంగా కనబడుతోందన్నారు. దీనికి జమిలి ఎన్నికలు ఓ పరిష్కారాన్ని చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల కారణంగా, దేశంలో ద్రవ్యోల్బణంలో 1.1% తగ్గుతుందని రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ పేర్కొందన్నారు.

# తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా

మొదటి పేజి తరువాయి



అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు, అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు. దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళు తున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోదీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

# యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పనకు తోడ్పడండి



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలతో పాటు పారిశ్రామికవేత్తలు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. సీఎం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్కిల్స్ యూనివర్సిటీకి బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని తెలిపారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి, 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తుందని చెప్పారు.

### పట్టాలు ముఖ్యం కాదు.. నైపుణ్యం కావాలి

డిగ్రీ, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించమని తన వద్దకు వస్తున్నారంటూ తనకు ఎదురైన కొన్ని అనుభవాలను వివరించారు. ఇదే సమయంలో పరిశ్రమలు మానవ వనరుల కొరతను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాలని, తద్వారా యువత ఉపాధికి ఢోకా ఉండదని భావించినట్లు తెలిపారు.

### ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్: శ్రీధర్‌బాబు

స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతోందని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు.

ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.

### సీఎం ఆలోచనలో దార్శనికత ఉంది ఆనంద్ మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయమైన పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని భావించడంలో దార్శనికత ఉందని అన్నారు. అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ తెలంగాణలో ఉందని, ఇక్కడి నుంచే అమెరికాకు ఎక్కువ మంది వెళుతున్నారని తెలిపారు. కాగా యూనివర్సిటీలో వచ్చే నెల దసరా పండుగ తర్వాత కోర్సులు ప్రారంభించనున్నట్లు బోర్డు తెలిపింది. ఈ సమావేశంలో బోర్డు కో చైర్మన్ శ్రీని రాజు, సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలకు భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన లభిస్తుంది. మోదీని కలవడానికి ఎన్నారైలు భారీగా తరలివస్తారు. మరో రెండు రోజుల్లో మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా మోదీ న్యూయార్క్‌లోని నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ఈవెంట్‌కు హాజరుకానున్నారు. ఆ ఈవెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. స్టేజ్ కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ వెన్యూ న్యూయార్క్‌లోని లాంగ్ ఐలాండ్‌లో ఉంది. ప్రధాని సెప్టెంబర్ 22న ఇక్కడే వేలాది మంది ఎన్నారైలతో ఇంటరాక్ట్ అవుతారు. ప్రధాని మోదీ యూఎస్ ట్రిప్ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు సాగుతుంది. ఈ సమయంలో ఆయన క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. న్యూయార్క్‌లో జరిగే యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ 'లో కూడా ప్రసంగించనున్నారు. ఈ వెన్యూకు సంబంధించి ఇన్‌సైడ్ విజువల్స్ కూడా వైరల్ అయ్యాయి.

కొలీజియంలో బిగ్ ఈవెంట్

న్యూయార్క్‌లో జరిగే బిగ్ కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రవాస భారతీయులు ప్రధానమంత్రిని కలిసే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 22న జరిగే ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 24,000 మంది భారతీయ- అమెరికన్లు నమోదు చేసుకున్నారని స్థానిక మీడియా నివేదికలు చెబుతున్నాయి. నాసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో 15,000 మంది కూర్చోవచ్చు. ఈ ఈవెంట్ పేరు 'మోదీ - యూఎస్: ప్రోగ్రెస్ టుగెదర్.' ఇండియన్–అమెరికన్ సమాజంలోని విభిన్న వర్గాల వారు సాధించిన విజయాలను ఈ కార్యక్రమం గొప్పగా సెలబ్రేట్ చేస్తారు. ఇందులో భారతీయ కళలు, సంస్కృతిని తెలిపేలా ఇండియన్–అమెరికన్ ప్రముఖులు మ్యూజిక్, డ్యాన్స్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ ఎన్నారైలు అతిథులుగా విచ్చేయనున్నారు.

వీలైనంత ఎక్కువ మందికి ఆతిథ్యం

ఈ కార్యక్రమానికి కనీసం 42 రాష్ట్రాల నుంచి భారతీయ అమెరికన్లు హాజరుకానున్నారు. ముఖ్యంగా ట్రై-స్టేట్ ఏరియా నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఒక ఆర్గనైజర్ మాట్లాడుతూ, 'ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం.' అన్నారు. మోదీ పర్యటన సందర్భంగా ఆయనను కలవడానికి చాలా మంది భారతీయ ప్రవాసులు ఉత్సాహంగా ఉన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు భారతదేశంలో ఆయన నాయకత్వాన్ని కొనియాడారు.

అందరిలోనూ ఉత్సాహం

అమెరికాలోని భారతీయ ప్రవాసుల సభ్యుడు ప్రకాష్ శాంతిలాల్ పటేల్ మాట్లాడుతూ, 'మోదీని కలవడానికి మేం చాలా సంతోషిస్తున్నాం. మోదీ అత్యుత్తమ ప్రధాన మంత్రుల్లో ఒకరు. ఆయన ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. గుజరాతీ కమ్యూనిటీకి చెందిన దాదాపు 5,000– 10,000 మంది ప్రజలు ఆయన్ను కలుస్తారు. మాకు అవకాశం దొరికితే అతనితో మాట్లాడాలని ఆశిస్తున్నాం.' అని అన్నారు. ఎన్నారై బాలుడు ఆరవ్ వర్మ మాట్లాడుతూ, 'ప్రధాని మోదీని చూడటానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేశానికి ఎన్నో మంచి పనులు చేశారు. నాకు ఇష్టమైన నాయకుల్లో మోదీ ఒకరు.' అని పేర్కొన్నాడు. 2019లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని ఎన్ఆర్‌జిఐ స్టేడియంలో 'హౌడీ మోదీ' అనే కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆయనతో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా చేరారు. ఈ ఏడాది అమెరికా పర్యటన కూడా నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందు జరగడం విశేషం.

## అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ..

మొదటి పేజి తరువాయి



ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రియల్ ఎస్టేట్ మాఫియా అనే హ్యాష్ ట్యాగ్ జతపరిచారు కేటీఆర్. మారిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌తో లబ్ధి పొందేందుకు వీలుగా 400 ఎకరాలను చెరపట్టడమే లక్ష్యంగా దళారీ దందా సాగుతున్నది. ఓ కీలకనేత సోదరులు, సంబంధీకులూ వీరిలో ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'భూములిస్తారా.. మేమే లాక్కోవాల్నా' అని రైతులను బెదిరించి ఇప్పటికే అడ్డికి పావుసేరుగా వంద ఎకరాలు కొనేశారు. 'కబ్జా స్వాధీనపత్రం' అంటూ ప్రపంచంలో ఎక్కడా లేని పత్రాలపై సంతకాలు చేయించుకుని ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. నయీం అనుచరులను దింపి మాట వినని రైతులను బెదిరిస్తున్నారు. అజలాపురం నుంచి కుందారం తండా దాక ఇదే భయానక వాతావరణం! కుందారం భూములపై కన్నేసిన 'బిగ్–బ్రదర్స్' వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే ఒకవైపు ట్రిపుల్–ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పు చేశారు. దీంతోపాటు ఆమనగల్–రావిర్యాల గ్రీన్‌ఫీల్డ్ 300 ఫీట్ల రహదారిని కూడా దీనికి సమీపంలోనే ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మరోవైపు కొందరు వ్యక్తులను రంగంలోకి దించి పెద్దఎత్తున భూములను కొనుగోలు చేస్తున్నారు. ఇందులోనే నయీం అనుచరులు కీలకపాత్ర పోషిస్తున్నట్టు గ్రామస్తులు కొందరు తెలిపారు. ముఖ్యంగా ఓఆర్సీ, పాసు పుస్తకాలు లేకుండా కబ్జాలో ఉన్న రైతులను ముందుగా టార్గెట్ చేశారు. 'ఎలాగూ మీకు డాక్యుమెంట్లు లేవు ఎంతోకొంతకు అమ్ముకుంటే ఇప్పుడు పైసలొస్తయి. లేదంటే భూమి నుంచి వెళ్లగొడ్తరు. మేం ఎలాగోలా సీసీఎల్ఏలో రికార్డుల్లో నమోదు చేసుకుంటాం' అని చెప్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. భూములియ్యబోమని మొండికేసినవారిని బెదిరిస్తున్నారు. వాస్తవానికి ఇక్కడ ఎకరా రూ.30 లక్షల నుంచి 40 లక్షల వరకు ధర పలుకుతుండగా%ా% కేవలం రూ.3–4 లక్షలకే కొనుగోలు చేసుకొని, ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఆపై ఓఆర్సీ ఉండి, భూమిపై ఉన్న వారిని కూడా బెదిరిస్తున్నారు. రికార్డుల్లో తక్కువ ఉండి, కబ్జాలో ఎక్కువ ఉన్నందున మొత్తానికి ఒక రేటు నిర్ధారించి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు వందెకరాలకు పైగా భూమిని ఇలా కొనుగోలు చేసినట్టు సమాచారం. అయితే ఓఆర్సీ ఉండి పాసు పుస్తకాలు లేకుండా, కబ్జా మీద లేనివారు ఇప్పుడు వీరిచుట్టూ తిరుగుతున్నారు. మాకు ఓఆర్సీ ఉంది.. పైసలు మాకియ్యాలి అంటూ వేడుకున్నా కనికరించడంలేదని కొందరు రైతులు 'నమస్తే తెలంగాణ'తో ఆవేదన వ్యక్తంచేశారు.

## చంద్రబాబుది 100 రోజుల పాలన కాదు.. 100 రోజుల మోసం

మొదటి పేజి తరువాయి



దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది అని విమర్శించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నెయ్యి శాంపిల్స్ తీసుకున్నారని, జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం విడ్డూరం అని మండిపడ్డారు. ఎప్పటిలాగా ఒకే విధానంలో లడ్డూ తయారీ సామగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్ష విధానాలను ఎవరూ మార్చలేదని, ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా అని అన్నారు. ఒక సీఎం ఇలా అబద్ధాలు ఆడటం ధర్మామేనా అని జగన్ మండిపడ్డారు. జులై 17న ఎన్‌డీడీబీకి నెయ్యి శాంపిల్స్ పంపించారని, జులై 23న రిజెక్ట్ చేస్తే చంద్రబాబు ఇప్పటివరకు ఏం చేశారు?. ఎందుకు బయటకు చెప్పలేదని ప్రశ్నించారు. జరగనిది జరిగినట్టు చంద్రబాబు చెబుతున్నారని జగన్ పేర్కొన్నారు. నెయ్యి తీసుకొచ్చే ప్రతి ట్యాంకర్ సర్టిఫికెట్ తీసుకోవాలని, ప్రతి ట్యాంక్ శాంపిళ్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని వివరించారు. అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. మన తిరుమలను మనమే తక్కువ చేసుకుంటున్నామని అన్నారు. లడ్డూ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీకి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తానని అన్నారు. 100 రోజుల పాలనపై ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ వ్యవహారం అని అన్నారు.

కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై మండిపాటు

మరోవైపు సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై జగన్ విమర్శలు గుప్పించారు. చంద్రబాబు వంద రోజుల పాలన అంతా మోసమేనని వ్యాఖ్యానించారు. "సూపర్ సిక్స్ లేదు... సెవెనూ లేదు. వ్యవస్థలన్నీ తిరోగమనంలో ఉన్నాయి. గోరు ముద్ద గాలికి ఎగిరిపోయింది. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు వసతి దీవెన, విద్యా దీవెన కూడా ఇవ్వలేదు. 108, 104 ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదు. డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట. వరదలు వస్తాయని అప్రమత్తత ఉన్నా రివ్యూ చేయలేదు" అని జగన్ ఆరోపించారు.

# ఉద్యమకారుల హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలం

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



తుర్కయంజాల్ /సెప్టెంబర్ 20(శాసన సభ): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని, కలెక్టర్ శశాంకను టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నాయకులు అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతోమంది కృషి ఉందని, వారందనికీ కాంగ్రెస్ గుర్తిస్తుందని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని, హామీల అమలుకు కాంగ్రెస్ సానుకూలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, టీయూఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, నక్క జంగయ్యగౌడ్, రవి, అండేకార్ బాబులాల్, పంతులు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలని డిమాండ్

## 23 న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ను విజయవంతం చేయాలి.

## సీఐటీయు రాష్ట్ర అధ్యక్షురాలు యెలమోని స్వప్న



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన 6 నెలల బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహింపట్నం, మంచాల కార్మికులు ఎం ఇ ఓ కు వినతి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2400 మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. నెలల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసిపెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు 10,000 వేతనం ఇస్తానని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టారు. ఆ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు కూడా ఇవ్వలేక పోంతుందని విమర్శించారు. పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని యెడల ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, నాయకులు అలివేలు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ -మహిళలకు చీరలు పంపిణి



యాచారం, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని మాల్ మార్కెట్ గ్రామంలో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణేశుని నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం రోజు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆది దేవుడి ఆశీస్సులు మనపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఓ బి సి ప్రధాన కార్యదర్శి పొలమోని రామలింగం, విగ్నేశ్వర యూత్ సభ్యులు చెలిమల బాలకృష్ణ, ఎల్లపెల్లి రాజు, జకర్త రవి, వరికుప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా



దేవరకొండ సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి :- దేవరకొండ పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా, వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....బీసీ జన కుల గణన కులాల వారిగా సమగ్ర కులగనన చేసి జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా పాలకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నిరుపేద విద్యార్థులైనటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ అన్ని వర్గాల విద్యార్థులకు చదువుకోవడానికి ఆటంకం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. ప్రైవేటు కళాశాల యజమానాలు కూడా అధ్యాపకులకు జీతాలు లేకపోవడం వల్లనా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి, కొండ లలిత, గౌరోజు బ్రహ్మచారి, తూటుపల్లి శ్రీనివాసులు, బొమ్మిడి వెంకటయ్య, కోటేశ్వర్, వనం బుచ్చయ్య, ముసిని వీరయ్య, ప్రైవేట్ కాలేజీ యజమానాలు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో

# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా వెజ్ మార్కెట్ యార్డులో చెత్త, చెదారం, చీపురుతో ఊడ్చిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్ రవీంద్ర సాగర్, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొని మార్కెట్ యార్డ్ లో ఉన్న చెత్త, చెదారంని ఊడ్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ తెలియజేశారు.

## సైకిల్ పెట్రోలింగ్ చేస్తున్న మహిళా కానిస్టేబుళ్లను

# అభినందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్తూ అంబేద్కర్ చౌరస్తాలో విజిబుల్ పోలీసింగ్ సైకిల్ పెట్రోలింగ్ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బందిని చూసి ఆగి సైకిల్ పెట్రోలింగ్ ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకుని, ఉమెన్ కానిస్టేబుళ్ళు రమాదేవి, అశ్విని, మౌనికలను అభినందించాడు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ చేస్తూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపి ఇబ్రహీంపట్నం కేపీవి రాజు, సిఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి కేపీవీ రాజు మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌ను



మెరుగుపరచడంతోపాటు ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో సైకిల్ పెట్రోలింగ్‌ను ప్రారంభించారని . పోలీస్ స్టేషన్ పరిధిలో సైకిల్ పెట్రోలింగ్‌తోపాటు బ్లూ కోల్ట్‌లు, పెట్రోలింగ్ కార్లు ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారని తెలిపారు. ఒక్కో పోలీస్ స్టేషన్‌కు మూడు నుంచి ఐదు సైకిళ్లు రావడంతో రోజు సిబ్బంది సైకిళ్లపై పెట్రోలింగ్ ప్రారంభించారని అన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తమ తమ ప్రాంతాల్లో సైకిల్ పెట్రోలింగ్ నిర్వహించాలని స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, పెట్రోలింగ్ ప్రయత్నాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన తెలిపారు.

## శ్రీను నాయక్ ని పరామర్శించిన :-మాజీ ఎమ్మెల్యే



దేవరకొండ సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి :- డిండి మండలం రాస్య తండాకు చెందిన కట్రావత్ శ్రీను నాయక్ ఇటీవలఅనారోగ్యానికి గురైనారు. శుక్రవారం శ్రీను నాయక్ ని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర రావు, %ూూజూ% చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, గొడుగు వెంకటయ్య, వాడిత్య బాలు తదితరులు ఉన్నారు.

## నేరేడుగొమ్ములో పోషణ మాసం :- సీడిపివో చంద్రకళ



దేవరకొండ సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి :- నేరేడుగొమ్ము మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా దేవరకొండ ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ పాల్గొని విద్యార్థులకు పోషక విలువల గురించి తెలియజేసారు, రక్తహీనత బారిన పడకుండా నాణ్యమైన ఆహారం, ఐరన్, ఉండేటువంటి ఆహారం తీసుకోవాలన్నారు, పోషకాల లోపం వల్ల జరిగే అనర్దాల గురించి వివరించారు, పరిశుభ్రత పాటించాలని బాల్యవివాహాల గురించి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహనా కల్పించారు, అనంతరం మండల వైద్యాధికారి విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు, సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ప్రవీణ్ శ్రీధర్, ఐసిడిఎస్ %ూాఎుజూశీం% అనురాధా, ఖతిజ భేగం సూపర్వైజర్స్ మేరీ, శోభ ,రేణుక ,చిట్టెమ్మ, సత్య, ప్రసన్న, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేస్తాం

## ఉమ్మడి నల్లగొండ,నాగర్ కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం



దేవరకొండ సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి : శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ మార్గం ప్రాజెక్టు పనులను పరిశీలన చేసి ప్రాజెక్ట్ పురోగతి పైన సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1000 కోట్లతో పూర్తి అవ్వాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్ట్ వ్యయం 4000 కోట్లకు పెరిగి రాష్ట్ర ఖజానా పైన భారం పెరిగింది. గత ఏడాది మండుటెండల్లో మార్చి నుంచి జూలై వరకు నాలుగు నెలల పాటు రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర భాగంగా అన్ని ప్రాజెక్టుల దగ్గరకు వెళ్లి లెక్కలతో సహా రాష్ట్ర ప్రజలకు వివరించిన గౌరవ మల్లు భట్టివిక్రమార్క గారు, ఆ క్రమంలో %ూాదీజ% దగ్గరకు సైతం వచ్చారు అని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదు, వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే అని అధికారంలోకి రాగానే ఇక్కడే కూర్చొని సమీక్ష చేసి ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును పూర్తి చేస్తామని నాడు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రకటించారు. ప్రజలందరి ఆశీస్సులతో అన్నట్టుగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చింది



అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది అన్నారు, ఆరు నెలలు ,ఏడాది, రెండు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలలో పూర్తయ్యే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి ముందుగా పూర్తయ్యే ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నాం అని పేర్కొన్నారు. ఎస్-ఎల్‌బిసి పూర్తికి నెలవారీగా నిధులు కేటాయిస్తాం అని ఉప ముఖ్య మంత్రి మల్లు



భట్టివిక్రమార్క అన్నారు. నెలకు 400 మీటర్లు కాదు అంతకన్నా ఎక్కువ తవ్విన ఎంత మేరకు తవ్వితే అంత మేరకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రెండు సంవత్సరాలు క్యాలెండర్ నిర్ణయించుకుని ఎస్ఎల్‌బిసి ని పూర్తి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ,నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు మరియు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు సహకరించాలి: కమిషనర్ అమరేందర్ రెడ్డి




తూర్కయంజాల్, సెప్టెంబర్ 20:(శాసన సభ ): తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరూ స్వచ్ఛతకు సహకరించాలని పుర కమిషనర్ కే.అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో సిబ్బంది ఇంటింటికి చెత్త సేకరణ, చెత్తను వేరు చేయు విధానం, సీజన్ వ్యాధుల పట్లఅవగాహన కలిగించారు. అనంతరం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వచ్చే చెత్త ఆటోలోనేచెత్త ను వేసి స్వచ్ఛ తుర్కయంజాల్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశం లో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ.శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,ఈ.ఈ. హరీష్,వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, జవాన్లు పాల్గొన్నారు.





**నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ లయన్ బ్రిజ్ కిషోర్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి అభినందనలు తెలిపి, శాలువా తో సన్మానించిన లయన్ చింతం బాలరాజ్( కాంగ్రెస్ నాయకులు ), లయన్ కె.వి రమేష్ రాజు (డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ ), తాళ్ల మహేష్ గౌడ్ (కాంగ్రెస్ లీడర్ ). తదితరులున్నారు. (ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి**

# రామాలయం గుడి లడ్డు వేలం

## వేలంపాటలో లడ్డును దక్కించుకున్న షేక్ బలే మియా



చింతపల్లి, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో రామాలయం గుడి దగ్గర ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డు వేలం పాటలో 20500 రూపాయలకు లడ్డు వేలం పాట పాడి లడ్డును దక్కించుకున్న తీదేడు గ్రామానికి చెందిన షేక్ బాలేమియా. అనంతరం శోభాయాత్రలో పాల్గొని ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ సర్పంచ్ లు కాయితీ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్, దాసరి ముత్తయ్య, కల్లు శీను, మర్ల శ్రీరాములు, ఉడత లింగయ్య, సాకలి తిరుపతి, ఐతమోని భరత్, గంటల నరేష్, యువకులు పాల్గొనడం జరిగింది.

## మరో వివాదంలో ఎమర్జెన్సీ.. కంగనకు కోర్టు నోటీసులు



ఢిల్లీ : బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్రం వివాదాల సుడిలో చిక్కుకుంది. . తాజాగా ఆమెకు చండీగఢ్‌లోని జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. సినిమాలో సిక్కుల ప్రతిష్టను కించపరిచేలా నటించారని ఆరోపిస్తూ.. చండీగడ్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, అడ్వకేట్ రవీందర్ సింగ్ బస్సీ కంగనా రనౌత్ కు వ్యతిరేకంగా కోర్టులో పిటీషన్ వేశారు. అయితే సినిమాలను సిక్కు ప్రజలను అభ్యంతరకంగా చూపించారని, అనేక తప్పుడు సన్నివేశాలు ఉన్నాయని ఆరోపిస్తూ కంగనపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కంగనకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్5కు వాయిదా వేసింది. ఇక నటి, బీజేపీ ఎంపీ అయిన కంగనా నటించి, దర్శకత్వం వహించిన ఎమర్జెన్సీ.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా సినిమా తెరకెక్కుతుంది. వాస్తవానికి ఈ సినిమా సెప్టెంబర్ 6న విడుదల కావాల్సి ఉండగా.. నిషేధాన్ని ఎదుర్కొంటుంది. సినిమాలో సిక్కులను తప్పుగా చిత్రీకరిస్తున్నారని, చారిత్రక వాస్తవాలను వక్రీకరించిందని శిరోమణి అకాలీదళ్‌తో సహా పలు సిక్కు సంస్థలు ఆరోపించడంతో వివాదంలో చిక్కుకుంది. సెన్సార్ సర్టిఫికేట్ పొందడంలో జాప్యం కారణంగా సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. ఈ కారణంగా ముంబైలోని తన ఆస్తిని బలవంతంగా విక్రయించాల్సి వచ్చిందని కంగనా ఇటీవల పేర్కొన్నారు. బాంద్రాలోని పాలి హిల్‌లో ఉన్న తన బంగ్లాను రూ. 32 కోట్లకు విక్రయించినట్లు సమాచారం.

## సీఎం మమత చర్యలు తీసుకోని ఉంటే..
## నా బిడ్డ బతికేది: బాధితురాలి తండ్రి




కోల్‌కతా: కోల్‌కతా ఆర్జీ కర్ హాస్పిటల్ జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసింది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో నిందితులను కఠినంగా శిక్షించి.. బాధితురాలికి న్యాయం చేయాలని జూడాలు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం బాధితురాలి తండ్రి మీడియాతో మాట్లాడారు. తన కూతురికి జరిగిన దారుణ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ల డాక్టర్లు తన బిడ్డలలాంటి వారని అన్నారు. సీఎం మమతా బెనర్జీ 2021లోనే మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌పై చర్యలు తీసుకొని ఉంటే.. ఇవాళ తన కుమార్తె బతికే ఉండేదని అన్నారు. " సీబీఐ తన పని తాను చేస్తోంది. సీబీఐ విచారణ గురించి నేను ఏం మాట్లాడలేను. ఈ హత్యతో సంబంధం ఉన్నవాళ్లు, సాక్ష్యాలను తారుమారు చేసిన వారందరూ విచారణలో ఉన్నారు. తీవ్రమైన బాధతో జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వారంతా నా పిల్లలలాంటి వారు, వారిని చూస్తుంటే నాకు బాధ కలుగుతోంది. నిందితులకు శిక్ష పడిన రోజు మనం విజయం సాధించినట్టు. 2021లో మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. అప్పుడే సందీప్ ఘోష్‌పై ముఖ్యమంత్రి మమత బెనర్జీ చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు నా కూతురు బతికే ఉండేది" అని అన్నారు. మరోవైపు.. ఈ కేసులో సీబీఐ విచారణ కొనసాగుతోంది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌పై వేటు వేయాలన్న వైద్యుల డిమాండ్‌ను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మంగళవారం అంగీకరించింది. అనంతరం కోల్‌కతా కొత్త పోలీస్ కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి మనోజ్ కుమార్ వర్మ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, డాక్టర్ల ప్రతినిధి బృందం మధ్య జరిగిన సమావేశం అనంతరం జూడాల డిమాండ్‌కు అనుకూలంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయినప్పటికీ జూనియర్ డాక్టర్లు ఇంకా తమ సమ్మెను విరమించకపోవటం గమనార్హం.

## కేంద్రం సంచలన నిర్ణయం..
## జమిలి ఎన్నికలకు కేబినెట్ ఆమోదం



ఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా కేబినెట్ భేటీలో జమిలి ఎన్నికలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానంగా ఒకదేశం-ఒకే ఎన్నిక నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ ప్రెసిడెంట్ రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికను కేంద్ర మంత్రి వర్గం ముందుంచింది. తాజాగా కేబినెట్ కు నివేదికను సమర్పించారు. గతంలో లోక్ సభ ఎన్నికలకు ముందు, తదుపరి ప్రభుత్వం కోసం 100 రోజుల అజెండాను రూపొందించాలని ప్రధాని మోడీ అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖల విభాగాలను ఆదేశించారు. రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో నివేదికను మార్చి 15న ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముకు సమర్పించింది. ముఖ్యంగా వనరులను ర్మాణాన్ఆదాచేయడం, సామాజిక ఐక్యతను పెంపొందించడం, ప్రజా స్వామ్య నిని బలంగా చేయడం, దేశ ఆకాంక్షలనుసాకారం చేయడంలో జమిలి ఎన్నికు సహాయపడుతాయని కమిటీ నివేదికలో పేర్కొంది. రామ్ నాథ్ కోవింద్ నివేదికను తాజాగా కేంద్ర కేబినెట్ ఆమోదించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో జమిలీ ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టనున్నారు. అది చట్టంగా మారితే.. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు 100 రోజుల వ్యవధిలో ఏకకాలంలో నిర్వహించాల్సి ఉంటుంది.

## అటు గోదావరి.. ఇటు ప్రణాహిత.. త్రివేణి సంగమం వద్ద
## విచిత్ర వర్ణం.. పులకించిపోయిన భక్తులు




ఢిల్లీ : కాలేశ్వరం పుష్కర ఘాట్ త్రివేణి సంగమం వద్ద గోదావరి వరద వర్ణాలు స్థానికులు షాక్ అవుతున్నారు. ఎగువ నుండి వచ్చే గోదావరి %-% ప్రాణహిత కలయిక వద్ద గోదావరి రెండు రంగులలో ప్రవహించడం చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు.


ఆ విచిత్ర సన్నివేశాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించి మురిసి పోయారు.

గోదావరి, ప్రాణహిత రెండు నదులు మహారాష్ట్రలోనే ఆవిర్భవిస్తాయి. దిగువన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. కాలేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత అంతర్వాహిని కలయికనే త్రివేణి సంగమంగా పిలుస్తారు. కాళేశ్వరం సమీపంలోని త్రివేణి సంగమం వద్ద గోదారి వరదవ నీలి రంగులో.. ప్రాణహిత వరద ఎరుపు రంగులో ప్రవహించడం.. ఆ రెండు కలయిక చోట రెండు వర్ణాలలో గోదావరి దిగువకు ప్రవహించడం చూసి భక్తులు ఆశ్చర్యపోయారు. గోదావరిలో పుణ్య స్థానంలో ఆచరించడం కోసం వచ్చిన భక్తులు ఆ మార్గంలో వెళ్లే స్థానికులు ఈ విచిత్ర వరద ప్రవాహాన్ని సెల్ ఫోన్లలో బంధించి మురిసిపోయారు.

# లంచ్ బ్రేక్‌లో లవ్వు!

### జనాభాను బాగా పెంచండి
### రష్యన్లకు పుతిన్ పిలుపు
### నానాటికీ తగ్గుతున్న జనాభా





అసలే జననాల రేటు తగ్గుతోంది. అది చాలదన్నట్టుగా రెండున్నరేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధం రష్యా సైనికులను భారీగా బలి తీసుకుంటోంది. దీనికి తోడు నిర్బంధంగా సైన్యంలో చేరాల్సి వస్తుండటంతో యువకులు భారీ సంఖ్యలో దేశం వీడుతున్నారు. వెరసి రష్యాలో జనాభా శరవేగంగా తగ్గిపోతోంది. ఈ పరిణామం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను తీవ్రంగా ఆందోళన పరుస్తోంది. దాంతో ఎలాగైనా జనాభాను ఇతోధికంగా పెంచి దేశసేవ చేయాలంటూ రష్యన్లకు ఆయన తాజాగా విజ్ఞప్తి చేశారు. అందుకోసం రోజూ పని మధ్యలో లంచ్, టీ విరామ సమయాల్లో కూడా వీలైనంతగా కిందా మీదా పడాల్సిందిగా సూచించారు! పుతిన్ ఇచ్చిన ఈ గమ్మత్తైన పిలుపుపై నెటిజన్లు అంతే ఆసక్తికరమైన కామెంట్లు కూడా చేస్తున్నారు. లంచ్, కాఫీ బ్రేకులను సంతానోత్పత్తికి వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాల్సిన అవసరం చాలా ఉందని రష్యా ఆరోగ్య మంత్రి యెవ్‌గనీ షెస్తోపలోవ్ కూడా పేర్కొనడం విశేషం. ఇది ఆచరణ సాధ్యమా అన్న ప్రశ్నలను ఆయన కొట్టిపారేశారు. "దయచేసి రోజంతా పనిలో బిజీగా ఉంటున్నామని చెప్పకండి. అది పసలేని సాకు మాత్రమే. సృష్టికార్యానికి ఆఫీసు పని అడ్డంకి కారాదు. లంచ్, కాఫీ బ్రేక్... ఇలా ప్రతి అవకాశాన్నీ సెక్స్ కోసం గరిష్టంగా ఉపయోగించుకోండి. లేదంటే కాలం ఎవరి కోసమూ ఆగదు. బేబీలను కనేందుకు బ్రేక్ టైంలో కష్టపడండి" అంటూ హితబోధ కూడా చేశారు.

పడిపోతున్న ప్రజనన నిష్పత్తి

ఏ దేశంలోనైనా జనసంఖ్య స్థిరంగా ఉండాలన్నా ప్రజనన నిష్పత్తి కనీసం 2.1గా ఉండాలి. రష్యాలో అది నానాటికీ తగ్గిపోతోంది. ప్రస్తుతం ప్రతి మహిళకూ కేవలం 1.4గా ఉంది. 2024 తొలి అర్ధ భాగంలో గత పాతికేళ్లలోనే అత్యంత తక్కువ జననాల రేటు నమోదైంది! ఇది దేశ భవిష్యత్తుకు మరణశాసనమేనంటూ క్రెమ్లిన్ హాహాకారాలు చేస్తోంది.

తొలి కాన్పుకు రూ.9.4 లక్షలు!

జననాల రేటును పెంచేందుకు రష్యా పలు చర్యలకు దిది. అబార్గింషన్, విడాకులు అత్యంత కష్టసాధ్యంగా మార్చేసింది. పిల్లల్ని కని పెంచడమే మహిళల ప్రధాన బాధ్యతంటూ ప్రముఖులు, మత పెద్దలతో చెప్పిస్తోంది. చెల్యాబిన్‌స్క్ ప్రావిన్స్ తొలి కాన్పుకు ఏకంగా రూ.9.4 లక్షలు ప్రకటించింది!

# కొత్త మద్యం పాలసీ రెడీ..
# లిక్కర్ లవర్స్‌కు గుడ్ న్యూస్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో మద్యం ప్రియులకు మరికాసేపట్లో గుడ్ న్యూస్ అందనుంది. ఇంతకూ ఏ విధానం మంచింది? గత ప్రభుత్వ విధానంలో ఉన్న లోపాలేంటి? ప్రస్తుత ప్రభుత్వం తీసుకు వస్తున్న కొత్త ఎక్సైజ్ పాలసీతో మద్యం ప్రియులు చాలా వరకూ ఊరట కలుగుతుందా? అన్న ప్రశ్నలకు మరికాసేపట్లో సమాధానం లభించనుంది. నాణ్యమైన మద్యంతో పాటు తక్కువ ధరలకే లిక్కర్ లభిస్తుండటం ఒక రకంగా మందుబాబులకు శుభవార్త అని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్లుగా ఉన్న ప్రభుత్వ విధానంతో ఖజానాకు ఎంత ఆదాయం సమకూరిందో తెలియదు కాని, మద్యం సేవించే వారి ఆరోగ్యానికి మాత్రం ముప్పు ఏర్పడిందని చెప్పక తప్పదు. జగన్ ఓటమికి...గత ఎన్నికల్లో వైఎస్ జగన్ పార్టీ దారుణంగా ఓటమి పాలు కావడానికి మద్యం పాలసీ కూడా ఒక కారణమని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఎక్కువ మంది పేద, మధ్యతరగతి ప్రజలు మాత్రమే కాకుండా ఉన్నతస్థాయి వర్గాలలో కూడా ఎక్కువ శాతం మంది మద్యానికి అలవాటు పడిపోయారు. ఆరోగ్యానికి హానికరమైనప్పటికీ మోతాదుకు సరిపడా, నాణ్యమైన మద్యాన్ని తీసుకోవడం వల్ల తమకు ఏమీ కాదన్న ధీమాతో వారు దానికి ఎడిక్ట్‌గా మారారు. కానీ గత ప్రభుత్వం ఇది గుర్తించలేకపోయింది. మద్యనిషేధాన్ని అమలు చేస్తానని చెప్పి వైఎస్ జగన్ మద్యం ధరలను విపరీతంగా పెంచడమే కాకుండా, నాణ్యమైన బ్రాండ్లు అందించకపోవడం కూడా పార్టీ పదకొండు స్థానాలకు పరిమితం కావడానికి ప్రధాన కారణం. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే...ఇది ఆ పార్టీ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. నాణ్యమైన మద్యాన్ని అందించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే గత ప్రభుత్వంలో మద్యం దుకాణాలు నడిచేవి. అంతేకాదు కేవలం క్యాష్ మాత్రమే తీసుకునే వారు. ఎలాంటి డెబిట్ కార్డులు, డిజిటల్ పేమెంట్స్ ను అనుమతించకపోవడం కూడా గత ప్రభుత్వంలో వివాదానికి కారణమయింది. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం కూడా తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. అక్రమ మద్యం పేరుతో అనేక మందిపై కేసులు కూడా నమోదయ్యాయి. మద్య నిషేధం అమలు జరిగే సమయంలో ఎలా పొరుగు రాష్ట్రాల నుంచి మద్యాన్ని తెచ్చుకున్నారో అదే తరహాలో మద్యాన్ని తీసుకునిరావడం గత ప్రభుత్వంలో అల్వాటుగా మారింది. అది కూడా జగన్ ప్రభుత్వానికి శాపంగా మారిందనే చెప్పాలి. నూతన విధానంలో...పేరు తెలియని మద్యం తాగి అనేకమంది అనారోగ్యం బారిన పడ్డారంటూ నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వినియోగించుకున్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని అతి తక్కువ ధరకు, అన్ని నాణ్యమైనబ్రాండ్లను అందిస్తామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారమే కొత్త మద్యం పాలసీని అమలులోకి అక్టోబరు 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ లో అమలులోకి రానుంది. కొత్త విధానం ప్రకారం నాణ్యతకలిగిన అన్ని పేరున్న బ్రాండ్లు లభిస్తాయి. అంతేకాదు తక్కువ ధరలకే మద్యాన్ని ద్యాన్నివిక్రయించనున్నారు. ఇక ప్రభుత్వం మద్యం దుకాణాలను నడపదు. 2019 కి ముందు తరహాలోనే వైన్ షాపులకు వేలం నిర్వహించి తద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయించింది. మద్యం ధరలపై నియంత్రణ చేస్తూనే మద్యం అలవాటును మాన్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకోనుంది.

## ప్లీజ్.. త్వరగా కానివ్వండి..!
## కాంగ్రెస్ లీడర్లపై డజన్ గులాబీ ఎమ్మెల్యేల ఒత్తిడి






హైదరాబాద్ : కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు డజన్ మంది ఎమ్మెల్యేలు తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. కొందరు ఏఐసీసీ నేతల ద్వారా, ఇంకొందరు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ద్వారా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. మొన్నటివరకు మంత్రి పదవులు కావాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎలాంటి షరతులు లేకుండానే చేరేందుకు సిద్ధమైనట్టు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా, మరో డజన్ మంది జంప్ చేసేందుకు రెడీగా ఉండటంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొన్నది.

బీఆర్ఎస్‌లో ఉండలేమంటోన్న ఎమ్మెల్యేలు

ఓ వైపు పార్టీ ఫిరాయింపుల పిటిషన్‌పై విచారించాలని హైకోర్టు తీర్పు ఇవ్వగా, మరోవైపు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలోని కొందరు లీడర్ల ద్వారా సంప్రదింపులు జరిపినా ప్రయోజనం లేకపోవడంతో నేరుగా ఢిల్లీకి చెందిన కీలక లీడర్లను ఆశ్రయిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ సందర్భంగా సదరు ఎమ్మెల్యేలు 'బీఆర్ఎస్ పార్టీలో కొనసాగితే రాజకీయ భవిష్యత్ లేదు' అని ఆవేదన చెందుతున్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని సైతం కలిసి పార్టీలో చేర్చుకోవాలని కోరుతున్నట్టు సమాచారం. జంపింగ్‌కు సిద్ధమైన కొందరు ఎమ్మెల్యేలు చివరి నిమిషం వరకు తెలియకుండా ఉండేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటుండగా, కొందరు మాత్రం అసలు అటు మోహం కూడా చూడటం లేదని తెలిసింది. ఈ మధ్య అరెకపుడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య మొదలైన సవాళ్ల పర్వం చివరికి వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వివాదంలో కౌశిక్‌కు సపోర్టుగా నిలవాలని ఎమ్మెల్యేలకు పార్టీ అదేశించింది. కానీ గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మెజార్టీ మంది గులాబీ ఎమ్మెల్యేలు కౌశిక్ ఇంటికి వెళ్లలేదు. దీనితో పార్టీ మారేందుకు సిద్ధమైన ఎమ్మెల్యేలు అటు మోహం కూడా చూడలేదని ప్రచారం జోరుగా సాగుతున్నది.

బేషరతుగా జాయిన్.. ఇచ్చిందే తీసుకుంటాం

మొన్నటివరకు పార్టీలోకి వస్తే ఏం ఇస్తారు? అని ప్రశ్నించిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎలాంటి షరతులు పెట్టడం లేదని తెలుస్తున్నది. 'పార్టీలో చేర్చుకుంటే చాలు. పదవి ఇచ్చినా, ఇవ్వకున్న సరే' అని వేడుకుంటున్నట్టు ప్రచారం జరుగుతున్నది. భవిష్యత్‌లో రాజకీయంగా నిలబడాలంటే, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సొంత పనుల కోసం రూలింగ్ పార్టీ సపోర్టు అవసరమని మెజార్టీ ఎమ్మెల్యేలు భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే పార్టీలోకి వచ్చే మాజీ మంత్రులపై ప్రస్తుత ప్రభుత్వంలో విచారణలు కొనసాగుతున్నాయి. వాటి ప్రభావాన్ని తగ్గించాలని సదరు మాజీ మంత్రులు కాంగ్రెస్ పెద్దల వద్ద ప్రతిపాదనలు పెట్టినట్టు సమాచారం. ఇంకొందరు మాత్రం వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని, ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన సీటు రిజర్వ్ అయితే మరోచోట అడ్జస్ట్ చేయాలని కోరుతున్నట్టు తెలుస్తున్నది.

చేరికలపై రేవంత్‌దే తుది నిర్ణయం

పార్టీలో చేరుతామని ఏఐసీసీ వద్ద లాబీయింగ్ చేస్తోన్న గులాబీ ఎమ్మెల్యేల చిట్టా సీఎం రేవంత్ వద్ద ఉందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. అయితే ఎప్పుడు చేర్చుకోవాలి? ఒకేసారి చేర్చుకోవాలా? దశల వారీగా చేర్చుకోవాలా?అనే అంశాలపై కాంగ్రెస్ అధిష్టానం సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయానికి వదిలేసినట్టు తెలుస్తున్నది. సమయం, సందర్భం చూసుకుని ఎమ్మెల్యేల చేరికలకు ఆయనే గ్రీన్ సిగ్నల్ ఇస్తారని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ దఫా చేరికలతో అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ విలీనం ప్రక్రియ పూర్తయ్యే విధంగా ఉంటుందని, అందుకోసం కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య సైతం రెడీగా ఉందని రేవంత్‌కు సన్నిహితంగా ఉండే ఓ మంత్రి వివరించారు

శాసనసభ

సంపాదకీయం

# రాజీనామా వ్యూహం

## (విశ్లేషణ)

రాజకీయాల్లో వ్యూహ ప్రతివ్యూహాలు కీలకం. అందులోనూ ప్రత్యర్థి ఊహించని రీతిలో ఎత్తుగడలు వేయడం మరీ అవసరం. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రథసారథి అరవింద్ కేజ్రీవాల్ ఆ సంగతి ఒంట బట్టించుకున్నారు. ఇమేజ్ పడిపోతోందనుకున్న ప్రతిసారీ ఏదో ఒక ప్రకటన, వినూత్న నిర్ణయంతో మళ్ళీ పుంజుకొనే ఆయన ఈసారీ అదే పద్ధతిని అనుసరించారు. మద్యం పాలసీ కేసు వ్యవహారంలో ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి విడుదలైన రెండు రోజులకే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ తీసుకున్న అనూహ్య నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. సీఎం పదవి నుంచి వైదొలగాల్సిందిగా బీజేపీ కొన్ని నెలలుగా డిమాండ్ చేస్తున్నా కిమ్మనాస్తిగా ఉన్న కేజ్రీవాల్ ఇప్పుడే ఎందుకీ నిర్ణయం తీసుకున్నారన్నది ఆసక్తి రేపుతోంది. సీనియర్ మంత్రులు ఆతిషి, సౌరభ్ భరద్వాజ్ మొదలు కేజ్రీవాల్ సతీమణి సునీత దాకా స్వల్పకాలిక కొత్త సీఎం ఎవరవుతారనే చర్చ జరుగుతోంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సోమవారం సమావేశమై చర్చించగా, మంగళవారం ఉదయం కొత్తనేత ఎంపికకై శాసనసభా పక్ష సమావేశం, సాయంత్రం రాజీనామా లేఖ ఇచ్చేందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌తో కేజ్రీవాల్ భేటీ జరగనుండేసరికి ఢిల్లీ రాజకీయం వేడెక్కింది. అసెంబ్లీని అసలు రద్దు చేయాలనే ఆలోచన కూడా ఉన్నా, కొన్నేళ్ళ క్రితం ఆప్ అసెంబ్లీని రద్దు చేసి, తక్షణ ఎన్నికలకు సిఫార్సు చేసినప్పుడు చెవికెక్కించుకోకుండా కేంద్రం తరువాతెప్పుడో తాపీగా ఎన్నికలు పెట్టింది. ఈసారి కూడా ఆ ప్రమాదం ఉన్నందున కేజ్రీవాల్ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో తీర్పుతో నిజాయతీ నిరూపించుకొని మళ్ళీ సీఎం కుర్చీలో కూర్చొంటానంటూ కేజ్రీవాల్ ఆదివారం చేసిన భీషణ ప్రతిజ్ఞ వెనుక బయటకు చెప్పని కారణాలు అనేకం. సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సహా ఆప్ నేతలు పలువురు ఇప్పటికే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయారు. అందుకే... 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి ప్రభవించిన పార్టీ తమపై వచ్చిన ఆరోపణల్ని తిప్పికొట్టేందుకు ఎన్నికల మార్గం ఎంచుకుంటోంది. అగ్నిపరీక్షకు సిద్ధం అనడం తెలివైన ఎత్తుగడే. రాజీనామా నిర్ణయం రాజకీయ సిక్సర్ అని కొందరు విశ్లేషకులు అంటున్నది అందుకే. అవినీతి మచ్చను తుడుచుకోవడం దగ్గర నుంచి పెరుగుతున్న అధికారపక్ష వ్యతిరేకతను తగ్గించుకోవడం వరకు అనేక విధాలుగా ఈ నిర్ణయం కేజ్రీవాల్‌కు ఉపకరించవచ్చు. ప్రతిపక్ష శిబిరం వల్ల పెరిగిన బీజేపీ వ్యతిరేకత నుంచి లబ్ధి పొందనూవచ్చు. నిర్ణీత కాలవ్యవధి ప్రకారం చూసినా వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది గనక అయిదు నెలల ముందు రాజీనామా వల్ల కేజ్రీవాల్ వస్తే లాభమే తప్ప, పోయేదేమీ లేదు. తాజాగా బెయిలిస్తూ, సీఎం ఆఫీసుకు వెళ్ళరాదు, అధికారిక ఫైళ్ళపై సంతకాలు చేయరాదు, కేసుపై బహిరంగ ప్రకటనలు చేయరాదంటూ సుప్రీమ్ కోర్ట్ పెట్టిన కఠిన నిబంధనల రీత్యా కేజ్రీవాల్ ఎలాగూ సీఎంగా వ్యవహరించలేరు. కాబట్టి, పదవికి రాజీనామా చేస్తూ, మహారాష్ట్రతో పాటు నవంబర్‌లోనే ముందస్తు ఎన్నికలు జరపాలంటూ ఆయన పోరుబాట పట్టారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 'ప్రతీకార రాజకీయాలు' చేస్తోందని ఆరోపిస్తూ, బాధితుడిగా తనను తాను చూపించుకోవ డానికి కూడా ఆయనకు ఇదే సరైన సమయం. ఎలాగూ ఎన్నికలు జరిగేంత వరకు ఈ కొద్ది కాలం వేరెవరో సీఎంగా ఉన్నా, చక్రం తిప్పేది కేజ్రీవాలే! కనుక బాధ లేదు. అదీ కాక, మధ్యలో కేంద్ర పాలన ఉన్న ఒక్క ఏడాది మినహా 2013 డిసెంబర్ నుంచి ఢిల్లీని ఏలుతున్నందున ఓటర్లలో వ్యతిరే కత పేరుకుంది. దాని నుంచి తప్పించుకోవడానికీ, క్షేత్రస్థాయిలో జనంతో మమేకమై ముచ్చటగా మూడోసారి పార్టీ విజయావకాశాల్ని మెరుగుపరచడానికీ ఈ రాజీనామా డ్రామా అక్కరకొస్తుంది. అయితే, ఇందులో కొన్ని రిస్కులూ లేకపోలేదు. గడచిన 20 నెలల పైచిలుకు కాలంలో ప్రధాన ఆప్ నేతలు పలువురు ఏదో ఒక అంశంలో జైలుకెళ్ళారు. మద్యం కుంభకోణం వ్యవహారం, కేంద్రం వర్సెస్ ఢిల్లీ సర్కార్‌ల గొడవ మధ్య పాలన పడకేసింది. ఢిల్లీలో ప్రాథమిక పౌర వసతులు కుప్పకూలాయి. ఆ మధ్య అన్యాయంగా ముంచెత్తిన వాన నీళ్ళలో చిక్కుకొని ఐఏఎస్ శిక్షణార్థులు ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అందుకు ఓ మచ్చుతునక. బడి చదువులు, ఆరోగ్య వసతులు సమూలంగా మార్చేస్తామంటూ ఆప్ అధికారంలోకి వచ్చినా, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో పరిస్థితి తద్విరుద్ధంగా ఉంది. వీటన్నిటి నుంచి జనం దృష్టి మరల్చడం అంత సులభమేమీ కాదు. అసెంబ్లీ రద్దు చేయకుండా నవంబర్‌లో ఎన్నికలనేవి మాటల్లోనే తప్ప చేతల్లో సాధ్యం కాదు. రద్దు చేసి అడిగినా, నవంబర్‌లోనే ఎన్నికలు పెట్టడం తప్పనిసరి కాదు. ఒకవేళ నవంబర్‌లోనే ఎన్నికలొస్తే ఆప్‌కు సమయం సరిపోతుందా అన్నదీ ప్రశ్నార్థకమే. ఎన్నికలు జాప్యమైతే అనేక ఇతర రాష్ట్రాల్లోని పార్టీలలో లాగే కొత్త సీఎంతో ఆప్‌లో అసమ్మతి పెరిగే ప్రమాదమూ లేకపోలేదు. ఆప్ ఇప్పుడు కీలకమైన కూడలిలో ఉంది. ఢిల్లీ, ఆ తర్వాత పంజాబ్‌లలో సత్తా చాటినా, ఇతర రాష్ట్రాలకు విస్తరించడంలో విఫలమైంది. ఇప్పుడు ఢిల్లీలోనే అగ్నిపరీక్షను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పటికే విలాసవంతమైన సీఎం అధికారిక నివాసం, అమలు కాని పథకాలతో జనంలో పలచనైన కేజ్రీవాల్ ప్రతిష్ఠను కూడగట్టుకోవడం కష్టమే. పైగా కేంద్ర, రాష్ట్ర సర్కార్ల మధ్య పెనుగులాటలో ప్రజలు బాధితులవుతున్నారు. కుంటుబడ్డ పాలనతో కష్టాలు చవిచూస్తు. కేజ్రీవాల్ న్నారుఅవినీతి పరుడా, కాదా అన్నది తేల్చాల్సింది కోర్టు కాగా ప్రజాకోర్టులో నిజాయతీ సర్టిఫికెట్ తెచ్చుకుంటానని ఆయన చెప్పడం నాటకీయంగా బాగుంటుందే కానీ, నికరంగా ప్రజలకు ఒరిగేది శూన్యం. మరి ప్రతి సంక్షోభాన్నీ అవకాశంగా మార్చుకుంటారని పేరున్న కేజ్రీవాల్ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో?

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన బీసీ కాలనీ గణనాథుని నిమజ్జనం




ఏకరూప దుస్తులతో మహిళలు,యువతులు, బతుకమ్మ, కోలాటాలు.

డిజెసౌండ్ సిస్టంతో ఆటపాటలతో అలరించిన యువకులు.

వివిధ కళారూపాల వేషధారణలతో జానపద నృత్యాల నిర్వహణ

శోభాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు,నేటితో ముగిసిన నవరాత్రి ఉత్సవాలు.



చింతపల్లి, సెప్టెంబర్ 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రం బీసీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని మండపంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ఉత్సాహంతో గణపయ్య విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, భక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మండపంవద్ద లడ్డు వేలం పాట నిర్వహించారు. పెద్ద లడ్డు ను చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోవింద్ యాదగిరి, లక్ష 16 వేల 116 లకు దక్కించుకోగా, చిన్న లడ్డును గుండ్లపల్లి వెంకటయ్య 61 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. అదేవిధంగా పైసల దండను అదే కాలనీకి చెందిన చిలకల జ్ఞానేశ్వర్ 26 వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం విగ్రహ దాతకు, అన్న ప్రసాద వితరణ దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర, నిమజ్జన







కార్యక్రమంలో సాంప్రదాయ వస్త్రాలు( ఏకరూప దుస్తుల) తో మహిళలు, యువకులు పాల్గొని భజనలు, కోలాటం, సాంస్కృతి కార్యక్రమాలు, డిజె సౌండ్ సిస్టంతో డాన్సులు చేస్తూ అలరించారు. మరోవైపు డప్పు వాయిద్యాలతో వివిధ కళారూపాల వేషధారణలతో జానపద నృత్యాలు చేసి నిమజ్జన యాత్రలో గ్రామ ప్రజలకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి మాజీ ఎంపీపీ సదానందం, మాజీ ఉప సర్పంచ్ సలీం, కో ఆప్షన్ జహంగీర్, గోవింద్ యాదగిరి, భోగరాజు మధు, కుక్కుంటా అరుణ్ కుమార్, కొండాపురం రవి, కోటేష్, గజ్జఅభినవ్, గజ్జ శీను, గోవింద్ శివ, లష్కర్ సురేష్, కొప్పుల శ్రీనాథ్, బోడ వెంకటయ్య, గూడెల్లి రాజేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి..

-వైస్ చైర్మన్ గా భాస్కరాచారి.

-పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రత్యేక గుర్తింపు.

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..







చిలుక మధుసూదన్ రెడ్డి

తుర్కయంజాల్, సెప్టెంబర్ 20:( శాసనసభ ): ఆసియా ఖండంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ గా పేరుగాంచిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ని ఏర్పాటు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రభుత్వం నియమించింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు , స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి నమ్మిన బంటు నియమితులయ్యారు. ఈ మేరకు అగ్రికల్చర్ అండ్ కోపరేషన్ డిపార్ట్మెంట్ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్ గా భాస్కర్ చారిని నియమించారు. కొత్తగా ఎన్నికైన కమిటీ రెండేళ్లపాటు కొనసాగనుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జనసేన గూటికి బాలినేని..! నేడు పవన్ కళ్యాణ్‌తో భేటీ



**అమరావతి,:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అడుగులు జనసేన పార్టీ వైపు పడుతున్నాయి.. ఇప్పటికే తన రాజీనామా లేఖలో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పంపిన బాలినేని.. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు.. ఇక, జనసేన పార్టీ నేతలతో టచ్‌లోకి వెళ్లారట బాలినేని.. రేపు విజయవాడలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ కానున్నారట బాలినేని.. నిన్న జనసేన కీలక నేత నాగబాబుతో మంతనాలు కూడా జరిపారని తెలుస్తోంది.. గత కొద్దిరోజులుగా వైఎస్ జగన్ పై తీవ్ర అసంతృప్తిగా ఉన్న బాలినేని.. పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గిపోయిందన్న అభిప్రాయంతో ఉన్నారట.. అందులో భాగంగానే ఇప్పటికే తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు పంపిన బాలినేని.. అయితే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం జనసేనలో ఎప్పుడు చేరతారనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.. వైఎస్ కుటుంబంతో మంచి అనుబంధం.. బంధుత్వం ఉన్న నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. కొద్ది రోజులుగా అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు.. ఐదు సార్లు ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని.. సీనియర్ రాజకీయ నేతగా ఉన్నారు.. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు.. అయితే, 2019లో మళ్లీ గెలిచి వైసీపీ ప్రభుత్వం తొలి రెండున్నరేళ్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. ఇక, మంత్రి పదవి నుంచి తొలగించడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు బాలినేని.. మరోవైపు, గత ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ టికెట్ విషయంలోనూ వైఎస్ జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించి వార్తల్లో ఎక్కారు.. ఎన్నికలకు ముందు నుంచే బాలినేని.. అసంతృప్తితో ఉన్నారనే చర్చ సాగినా.. ఇప్పుడు కూడా తన ప్రాధాన్యత దక్కడంలేదంటూ ఆయన వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. ఇక, రాజీనామా లేఖలో సంచల విషయాలు రాసుకొచ్చారు బాలినే.. కొన్ని కారణాల రీత్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనా చేస్తున్నాను.. రాష్ట్ర ప్రగతి పథంలో వెళ్తే ఖచ్చితంగా రాజకీయాలకు అతీతంగా అభినందిస్తాను.. కారణం అంతిమంగా ప్రజాశ్రేయస్సే రాజకీయాలకు కొలమానం కదా? అని ప్రశ్నించారు.. విలువలను నమ్ముకొనే దాదాపు ఐదు సార్లు ప్రజాప్రతినిధిగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశాను అన్న తృప్తి. కొంత గర్వం కూడా ఉందన్న ఆయన.. రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు.. వైఎస్ఆర్ కుటుంబానికి సన్నిహితుడిని అయినా.. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డిని రాజకీయ నిర్ణయాలు సరిగా లేనప్పుడు ఖచ్చితంగా అడ్డుకొన్నాను అని స్పష్టం చేశారు.. ఎలాంటి మోహమాటాలకు నేనే పోలేదు.. అంతిమంగా ప్రజా తీర్పును ఎవరైనా హుందాగా తీసుకోవాల్సిందే.. నేను ప్రజా నాయకుడిని. ప్రజల తీర్పే నాకు శిరోధార్యం.. రాజకీయాల్లో భాష గౌరంగా హుందాగా ఉండాలని నమ్మే నిఖార్సైన రాజకీయం నేను చేశాను అంటూ తన రాజీనామా లేఖలో పేర్కొనడంతో.. వైసీపీలో జరుగుతోన్న పరిణామాలను ఆయన తప్పుబట్టారు.

## మోడీ, షాకి మాత్రమే ఇబ్బంది..
## జమిలి ఎన్నికలపై స్పందించిన ఒవైసీ



హైదరాబాద్: 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు మోడీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పించింది. రెండు దశల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈ కమిటీ సూచించింది. ఈ కమిటీ నివేదికను కేబినెట్ బుధవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' అంశంపై పలువురు విపక్ష నేతలు ఇది ఆచరణాత్మకం కాదని అన్నారు. కొందరు నేతలు దీనిపై సానుకూలంగా స్పందించారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత కాంగ్రెస్‌తోపాటు పలు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలు దీన్ని అంగీకరించబోరని అన్నారు. ఎన్నికల సమస్యలు సృష్టించి ప్రజలను మళ్లిస్తున్నారని ఆరోపించారు. 'ఒక దేశం-ఒకే ఎన్నికలు' ఆచరణాత్మకం కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఎంపీ ఇలా రాసుకొచ్చారు. "దేశంలోని ఫెడరలిజాన్ని నాశనం చేయడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని రాజీ పడేలా చేయడం వల్లే తాను ఒకే దేశం-ఒకే ఎన్నికలను వ్యతిరేకిస్తున్నానని అన్నారు. బహుళ ఎన్నికలు మోడీ, షాలకు తప్ప ఎవరికీ ఇబ్బంది కాదు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నందున ఇలా చేస్తున్నారు. సక్రమంగా, ఎప్పటికప్పుడు ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాస్వామ్య జవాబుదారీతనం కూడా మెరుగుపడుతుంది." అని రాసుకొచ్చారు.

## 2028 నాటికి భారత అంతరిక్ష కేంద్రం!



**న్యూఢిల్లీ,:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2028 నాటికి భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ప్రారంభించనుంది. ఈ మేరుక ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ గతంలో కూడా వెల్లడించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో చంద్రయాన్-4, వీనస్ మిషన్, ఇండియన్ స్పేస్ స్టేషన్, తదుపరి తరం ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రుడిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇస్రో వీటికి సంబంధించిన పనులను ప్రారంభించనుంది. ఇదిలా ఉండగా.. సోమనాథ్ గతంలో మాట్లాడుతూ.. "ప్రస్తుతమున్న లాంఛర్ సామర్థ్యాలతోనే 2028 కల్లా మన దేశ తొలి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఇతర దేశాలు, సంస్థలు ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా దాన్ని ప్రయోగశాలగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం." అని పేర్కొన్నారు. ఆర్థిక కార్యకలాపాలకు అంతరిక్ష కేంద్రం దోహదపడేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటిది అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ ఇక్కడికి వచ్చి పరిశోధనలు చేస్తున్నారు. రెండవ స్టేషన్ చైనాకు చెందిన చెందినది. త్వరలో భారత్ కి కూడా అంతరిక్ష కేంద్రం ఉంటుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధికి కుమారి ఆంటీ విరాళం.. ఎంతంటే..!



హైదరాబాద్: ఇటీవల భారీ వర్షాల బీభత్సానికి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. అయితే.. ముంపు బాధితులను ఆదుకోవడానికి తమకు తోచినంత ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కుమారి అంటీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. కుమారీ ఆంటీ తన కుమార్తెతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20లక్షలు విరాళం అందజేసింది టెక్నో పెయింట్స్ సంస్థ. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిసి చెక్ అందజేశారు. నిన్న టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సీఎం సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, చిరంజీవి తన కుమారుడు, నటుడు రామ్ చరణ్ తరపున మరో రూ.50 లక్షలను కూడా అందజేశారు. ఇదే కాకుండా.. నటుడు అలీ సీఎం సహాయనిధికి రూ. 3 లక్షలు విరాళంగా అందజేశారు.

## డిసెంబర్ నాటికి అప్‌లోడ్ పూర్తిచేయాలని యూజీసీ నిర్ణయం
## యూనివర్సిటీలకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ
## విశ్వవిద్యాలయాల్లో పైలెట్ ప్రాజెక్టులు షురూ

# 'డిజీ' లాకర్‌తో సర్టిఫికెట్లు భద్రం




హైదరాబాద్: ఇంటర్వ్యూకి వెళ్లే విద్యార్థి చేతిలో ఫైల్...అందులో విద్యాభ్యాసానికి చెందిన అన్ని సర్టిఫికెట్లు... అవన్నీ ఆర్డర్‌లో ఉన్నాయా లేదా? అని ముఖంలో కంగారు... అయితే.. ఇప్పటివరకూ ఉన్న పరిస్థితి ఏఐ సాంకేతికతతో మారబోతోందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చెబుతోంది. మౌస్ క్లిక్‌తో క్లౌడ్‌కు కనెక్ట్ అవ్వడం... టెన్త్ దగ్గర్నుంచీ పీహెచ్‌డీ దాకా డిజిటల్‌గా చూసే విధానానికి నాంది పలుకుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 'డీజీ'లాకర్‌ను అందుబాటులోకి తేవాలని అన్ని యూనివర్సిటీలను యూజీసీ ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నీ ఇప్పటికే రంగంలోకి దిగాయి. పరీక్షల విభాగం సమన్వయంతో పైలెట్ ప్రాజెక్టులను మొదలు పెట్టాయి. ఇందులోని సవాళ్లను పరిశీలించిన తర్వాత మరికొన్ని నెలల్లో పూర్తిస్థాయిలో డిజీ లాకర్స్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నాయి.

### ఎందుకీ లాకర్స్?

దీనిద్వారా విద్యార్థి సర్టిఫికెట్లన్నీ డిజిటల్‌గా పొందే వీలుంది. దీనివల్ల సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా తేలికగా క్లౌడ్ ద్వారా సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేయొచ్చు. నకిలీ సర్టిఫికెట్లు ఉండే అవకాశమే ఉండదు. విద్యార్థికి టెన్త్ క్లాస్ నుంచే ఒక యూనిక్ ఐడీ కోడ్ ఇస్తారు. దీనిద్వారా క్లౌడ్‌కు లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో పూర్తి సమాచారం అందిస్తారు. అక్కడినుంచి టెన్త్, ఇంటర్ బోర్డ్‌లు, యూనివర్సిటీలు సంబంధిత ఐడీకి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేస్తాయి. డీజీ లాకర్ వ్యవస్థ కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ ఆధీనంలో, పూర్తి సురక్షితంగా ఉంటుంది. దీంతో సర్టిఫికెట్లు దెబ్బతిన్నాయని, పోయాయని ఆందోళన పడాల్సిన అవసరమే ఉండదు. విదేశీలకు వెళ్లినా కేవలం యూఆర్ఎల్ లింక్ ద్వారా సర్టిఫికెట్లను పొందే వెసులుబాటు ఉంటుంది. ప్రస్తుతం 2024 పాస్ అవుట్ విద్యార్థుల సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత పదేళ్లలోపు చదివిన విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా అందుబాటులోకి తేవడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి అయ్యే మొత్తం ఖర్చు కూడా యూజీసీ భరిస్తుందని వర్సిటీ అధికారులు తెలిపారు.

### ప్రాక్టికల్‌గా ఎన్నో సవాళ్లు..

డిజీ లాకర్ వ్యవస్థను అందుబాటులోకి తేవడానికి ప్రాక్టికల్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నట్టు యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. విద్యార్థుల ఆధార్ నంబర్‌ను దీనికి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. అయితే, ఆధార్‌కు ఏ ఫోన్ నెంబర్ ఇచ్చారో... దాన్నే లాకర్‌కు ఇవ్వాలి. కానీ విద్యార్థుల్లో చాలామంది తరచూ ఫోన్ నెంబర్లు మారుస్తున్నారు. దీనివల్ల సమస్యలు వస్తున్నాయని జేఎన్‌టీయూహెచ్ పరీక్షల విభాగం అధికారి సాహూ తెలిపారు. మరోవైపు టెన్త్, ఇంటర్ బోర్డ్‌లతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని, దీనికి ప్రత్యేక యంత్రాంగం ఇప్పటివరకూ లేదని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఉన్నత విద్యా మండలి నేతృత్వంలో జరిగే దోస్త్ డేటాను కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### డిజీ లాకర్ ఎలా పనిచేస్తుంది?

విద్యార్థి అన్ని సర్టిఫికెట్లు ఒక క్లౌడ్ ద్వారా నిక్షిప్తం చేస్తారు. విద్యార్థి డీజీ లాకర్ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటాడు. డీజీ లాకర్ విభాగం ఇచ్చే లాగిన్ పాస్‌వర్డ్‌ను మార్చుకుని భద్రపర్చుకుంటాడు. అవసరమైన సర్టిఫికెట్లను తను ఇంటర్వ్యూ లేదా అడ్మిషన్ పొందే సంస్థలకు మౌస్‌క్లిక్ లింక్ ద్వారా పంపుకోవచ్చు. యాక్సెస్ ఇవ్వడం ద్వారా ఆయా సంస్థలు సర్టిఫికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే తనిఖీలు నిర్వహిస్తాయి.

### ఒక విభాగాన్ని పరిశీలిస్తున్నాం

డిజీ లాకర్‌కు విద్యార్థుల డేటాను డిసెంబర్ నాటికి అప్‌లోడ్ చేయమని యూజీసీ తెలిపింది. ఇందులో భాగంగా పరీక్షల విభాగం సమన్వయంతో పైలెట్ ప్రాజెక్టు మొదలు పెట్టాం. ఎదురయ్యే సవాళ్లను పరిశీలిస్తున్నాం. విద్యార్థులకు ఇది ఉపయుక్తమైన ప్రాజెక్టు. అయితే, తొలి దశలో అనేక సమస్యలను అధిగమించాల్సి వస్తోంది. - డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి (రెక్టార్, జేఎన్‌టీయూహెచ్)

### తొలుత పీజీ విద్యార్థుల సమాచారం

డిజీ లాకర్ పరిధిలో తొలి విడతగా పీజీ విద్యార్థుల సమాచారం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందులో ఎదురయ్యే ఇబ్బందులను పరిశీలించి తర్వాత దశకు వెళ్తాం. విద్యార్థుల సర్టిఫికెట్లు సురక్షితంగా, తేలికగా పొందేందుకు డీజీ లాకర్ తోడ్పడుతుంది.

# హైదరాబాద్‌లో ఇక ఎలక్ట్రిక్ బస్సులే!

**2,700 బస్సుల కోసం మూడు కంపెనీలతో ఆర్టీసీ చర్చలు**
**జీసీసీ పద్ధతిలో నిర్వహణ బాధ్యతలు**
**కి.మీ. అద్దె రూ.60గా ఉండే అవకాశం**
**దశలవారీగా ఏడాదిన్నరలో బస్సులు సమకూరే వీలు**




హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో డీజిల్ బస్సులు లేకుండా పూర్తిగా బ్యాటరీ బస్సులే నడిపేలా ఆర్టీసీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం 2,700 ఎలక్ట్రిక్ బస్సులు సమకూర్చుకునేందుకు, దేశంలోనే ప్రధాన బ్యాటరీ బస్సు తయారీ సంస్థలతో చర్చలు మొదలుపెట్టింది. మూడు కంపెనీలను సంప్రదించిన ఆర్టీసీ అధికారులు, వాటికి నిర్వహణ బాధ్యతలు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు బ్యాటరీ బస్సుల నిర్వహణను.. ఒక్కో దఫాలో ఒక్కో కంపెనీకి అప్పగిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఒకేసారి పెద్దసంఖ్యలో బస్సులు సమకూర్చుకోవాల్సి ఉన్నందున, ఒకే కంపెనీకి కాకుండా మూడు కంపెనీలకు బాధ్యత అప్పగించాలని భావిస్తున్నారు.

### గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ మోడల్‌తో..

ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు 2,700 బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఎలక్ట్రిక్ బస్సులు వందలోపే ఉన్నాయి. మిగతా అన్నీ డీజిల్ బస్సులే. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మొత్తం బ్యాటరీ బస్సులనే వాడాలని ఇటీవల జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీని ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు ప్రారంభించారు. అయితే ఒక్కో బస్సు ధర రూ.1.85 కోట్లు ఉన్నందున, 2,700 బ్యాటరీ బస్సులను సంస్థ సొంతంగా కొనడం దాదాపు అసాధ్యం. దీంతో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిలో ప్రైవేటు సంస్థల నుంచి అద్దెకు తీసుకోవాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఒలెక్ట్రా, జేబీఎం కంపెనీల నుంచి కొన్నింటిని జీసీసీ పద్ధతిలో నిర్వహిస్తోంది. ఇటీవలే జేబీఎం నుంచి తీసుకున్న బస్సులకు ఒక కిలోమీటరుకు ఆర్టీసీ రూ.57.90 చొప్పున అద్దె చెల్లిస్తోంది. ఇప్పుడు కొత్తగా తీసుకునే బస్సులకు ఈ మొత్తం రూ.60 దాటే అవకాశం ఉంది. ఈ పద్ధతిలో తీసుకునే బస్సుల్లో ఆ కంపెనీలే డ్రైవర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కండక్టర్లను మాత్రం ఆర్టీసీ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న బస్సుల్లో కండక్టర్ల ఖర్చు కిలోమీటరుకు రూ.18 ఉంటోంది. రూ. 60 అద్దె అనుకున్నా.. కండక్టర్ల ఖర్చుతో కలుపుకొంటే ఆ మొత్తం రూ.78 వరకు చేరుతుంది. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆక్యుపెన్సీ రేషియో 100 శాతాన్ని దాటింది. ఈపీకే (కి.మీ.కు ఆదాయం) రూ.90గా ఉంటోంది. కండక్టర్ల వేతనం ప్లస్ బస్సుల అద్దె కలిపి రూ.78 కాగా.. ఈపీకే రూ.90గా ఉండటంతో ఆర్టీసీకి మార్జిన్ కి.మీ.కు రూ.12 వరకు ఉంటుంది. ఇందులో నిర్వహణ ఖర్చులు సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇది ఆర్టీసీకి పెద్ద నష్టం కాబోదని అధికారులు భావిస్తున్నారు.

### 3 వేలు దాటనున్న బ్యాటరీ బస్సులు..

హైదరాబాద్‌లో నడిపేందుకు వీలుగా ఆర్టీసీ ఇప్పటికే ఐదొందల బ్యాటరీ బస్సులకు ఆర్డరిచ్చింది. దశలవారీగా అవి సమకూరనున్నాయి. ఇప్పుడు మరో 2,700 బస్సులకు కొత్తగా ఆర్డరిస్తే.. మొత్తం ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 3 వేలను మించనుంది. దశలవారీగా మరో ఏడాదిన్నరలో అవి అందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సూక్ష్మ సేద్యం అమల్లో ఏపీకి ఆరో స్థానం

**గత ఐదేళ్లలో రాష్ట్రంలో 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం విస్తరణ**
**తద్వారా 2,73,888 మంది అన్నదాతలకు ప్రయోజనం**
**రైతులకు డ్రిప్ పరికరాలు కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లూ టీడీపీ ప్రచారం**
**అదంతా అవాస్తవమేనని స్పష్టం చేస్తోన్న కేంద్ర గణాంకాలు**



అమరావతి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు సూక్ష్మ సేద్యం పరికరాలు కూడా ఇవ్వలేదని టీడీపీ నేతలు చేస్తోన్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ద్వారా స్పష్టమైంది. గత ఐదేళ్లలో సూక్ష్మ సేద్యం అమల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో నిలిచింది. గత ఐదేళ్లలో ఏపీ ప్రభుత్వం 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యాన్ని విస్తరించినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. తద్వారా ఏపీలో ఐదేళ్లలో 2,73,888 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చినట్లు వివరించింది. సూక్ష్మ సేద్యం కింద డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలతో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వెల్లడించింది. ఈ పథకంపై నీతి ఆయోగ్ అధ్యయనం నిర్వహించిందని, జాతీయ ప్రాధాన్యతలను సాధించడంలో ఈ పథకం కీలకమని పేర్కొందని కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పథకం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పంట ఉత్పాదనను, ఉత్పత్తిని పెంచుకుని, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని నీతి ఆయోగ్ ప్రశంసించినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది. సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (అహ్మదాబాద్) ద్వారా 2023లో ఏపీతో సహా దేశంలోని 6 రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖ తెలిపింది. నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం మైక్రో ఇరిగేషన్ కవరేజీపై అధ్యయనం చేసిందని పేర్కొంది. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సిఫార్సులు చేసిందని తెలిపింది. నీటి కొరత, నీటి ఒత్తిడి, క్లిష్టమైన పరిస్థితుల్లో మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. తద్వారా భూగర్భ నీటిని సంరక్షించడానికి సూక్ష్మ సేద్యాన్ని మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరించే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొంది. గత ఐదేళ్లలో (2019-20 నుంచి 2023-24) సూక్ష్మ సేద్యంలో కర్ణాటక 13.30 లక్షల హెక్టార్లలో తొలి స్థానంలో ఉండగా ఆ తరువాత తమిళనాడు 7.79 లక్షల హెక్టార్లు, రాజస్థాన్ 6.16 లక్షల హెక్టార్లు, ఒడిశా 5.91 లక్షల హెక్టార్లు, గుజరాత్ 5.24 లక్షల హెక్టార్లు, ఆంధ్రప్రదేశ్ 3.09 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం విస్తరించినట్లు వివరించింది.

## ఏడు హామీలను ప్రకటించిన కాంగ్రెస్



ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏడు హామీలను ప్రకటించింది. ఈ హామీల్లో ఎంఎస్‌పికి మద్దతు ధర, కులగణన సర్వే కూడా ఉన్నాయి. మంగళవారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఏడు హామీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గేతోపాటు, కాంగ్రెస్ హర్యానా చీఫ్ ఉదరు భాన్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హర్యానా ఎన్నికల ఏఐసిసి పరిశీలకులు అశోక్‌గెహ్లాట్, అజరు మాకెన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రటించిన ఈ హామీలకు 'సాత్ వాదే, పక్కే ఇరాదే' అనే పేరుపెట్టాం. మేము ప్రకటించిన ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. అందుకే ఈ హామీలకు ఈ పేరు పెట్టాం' అని ఆయన అన్నారు. కాగా, మహిళా సాధికారిత కింద గ్యాస్ సిలిండర్ రూ. 500లకే కాంగ్రెస్ ఇవ్వనుంది. ప్రతినెలా 18-60 ఏళ్ల లోపు ఉన్న మహిళలందరికీ రూ. 2000 ఇస్తామని ఆ పార్టీ వాగ్ధానం చేసింది. - సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా రూ.6 వేలు పెన్షన్. అలాగే ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స. రైతుల సంక్షేమం కోసం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టపరమైన హామీ. కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కులగణనలో సర్వేలో క్రిమీ లేయర్ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5వ తేదీన ఒక దశలో పోలింగ్ జరగనుండగా, 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. 90 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, జెజెపి పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది.

## సెప్టెంబర్ 21న సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న అతిషి..!



ఢిల్లీ : సెప్టెంబర్ 21న ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అతిషి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు సంబంధించి.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణ స్వీకారం గురించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలియజేసారు. ఈ క్రమంలో.. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్‌కి తన రాజీనామాను సమర్పించారు. అతిషి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి దావా వేశారు. అయితే ప్రమాణ స్వీకార తేదీకి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎలాంటి తేదీని ప్రకటించలేదు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించనుండటంతో అతీషీ కొత్త కేబినెట్‌గా మారనుంది. కొత్త కేబినెట్‌లో పాత ముఖాలందరికీ అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు. మరోవైపు.. అతిషి ముఖ్యమంత్రి కానుండటంతో అందులో ఇద్దరు కొత్త ముఖాలు చేరనున్నాయి. కొత్త మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలను పరిష్కరించేందుకు పార్టీ ప్రయత్నిస్తుంది. కాగా.. షెడ్యూల్డ్ కులాల సభ్యుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకునే అవకాశం ఉండగా రెండవది పూర్వాంచల్‌తో సహా మరే ఇతర ప్రాంతం నుండి ఒకరికి దక్కవచ్చని చెబుతున్నారు.

రేసులో ఉన్న పేర్లు ఇవే:

ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా లేరని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదే సమయంలో మిగిలిన రెండు మంత్రి పదవుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ సీటుపై మంత్రి రేసులో ఉన్నారు. మరోవైపు.. కులదీప్ కుమార్, విశేష్ రవి, గిరీష్ సోనీలు ఎస్టీ కోటా నుంచి మంత్రుల రేసులో ఉన్నారు. కాగా.. ఢిల్లీ కేబినెట్‌కు సంబంధించి గురువారం నాటికి నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే.. రాష్ట్రపతి నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే.. శుక్రవారం కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది.

తొలి కేబినెట్‌లో మహిళా సమ్మాన్ యోజన:


ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన అతిషి నేతృత్వంలో ఏర్పాటవుతున్న ఢిల్లీ ప్రభుత్వ తొలి మంత్రివర్గంలో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన బిల్లుకు ఆమోదం పొందే అవకాశం ఉంది. అక్టోబరు మొదటి వారంలో కొత్త ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇందులో ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనపై ప్రముఖంగా చర్చించనున్నారు. ఈ పథకం కోసం ఢిల్లీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద ఢిల్లీలో 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఉద్యోగం చేస్తున్న లేదా ఆర్థిక ప్రయోజనాలను పొందుతున్న మహిళలు ఈ పథకం ప్రయోజనం పొందలేరు. అంతే కాకుండా.. ఢిల్లీ జల్ బోర్డు యొక్క బిల్లు మాఫీ పథకం సహా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఇతర అంశాలపై చర్చించనున్నారు.

## కేటీఆర్‌కు మంత్రి దామోదర రాజనర్సింహా హెచ్చరిక..!



**హైదరాబాద్, :** ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకో అని కేటీఆర్‌కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హెచ్చరించారు. గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లి, ఇక్కడికి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనో స్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరం. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పిటళ్లు ఏ విధంగా ఎదిగాయో ప్రజలందరికీ తెలుసు. ప్రభుత్వ దవాఖాన్లను ఎలా దెబ్బతీశారో కూడా జనాలు మర్చిపోలేదు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను పది సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటు. గాంధీ వంటి టెర్షియరీ కేర్ హాస్పిటళ్లకు అత్యంత విషమంగా ఉన్న పేషెంట్లు వస్తారు. చివరి నిమిషం వరకూ వాళ్ల రోగాన్ని నయం చేసి, ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తిమేర ప్రయత్నిస్తారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారు. అందుకే దేశంలోని ఏ టెర్షియరీ కేర్ హాస్పిటల్‌లోనైనా, ప్రతి నెలా పదుల సంఖ్యలో మరణాలు జరుగుతుంటాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారు. ఆయన అజ్ఞానికి, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయి. గాంధీని నాశనం చేసి, పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చాలని ఆయన కుట్ర పన్నుతున్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారు. ఇకనైనా ఇలా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే, ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారు అని దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే..



**హైదరాబాద్, :** ప్రధాని మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. వరసగా మూడు సార్లు బీసీ నేత ప్రధాని ఐన ఘనత మోడీకి దక్కిందన్నారు. దీనిని రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గత వందరోజుల్లోనే చారిత్రక, వికసిత భారత్ దిశగా నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో మూడు రాష్ట్రాల్లో గెలిచిన కాంగ్రెస్ వంచిస్తోందన్నారు. వికసిత భారత్ సంకల్ప రోడ్ మ్యాప్ దిశగా మోడీ పాలన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేల రైతులకు పెద్ద పీట అని తెలిపారు. నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు, ఓడ రేవులు నిర్మాణం వంద రోజుల్లో చేపట్టామన్నారు. 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు అయుశ్మాన్ భారత్ వర్తింపు అని తెలిపారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలో 75 వేల సీట్లు పెంపు అన్నారు. పేపర్ లీకేజీ నివారణకు కొత్త చట్టం తీసుకొచ్చామని తెలిపారు. మోడీ ఈ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అన్నారు. వంద రోజుల పాలనపై మేము చర్చకు సిద్ధం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లతో డిబేట్ కు సిద్ధమని తెలిపారు.

# విలీనం కాదు.. విమోచనం కాదు.. ముమ్మాటికీ ప్రజా విద్రోహ దినం!



సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రాధాన్యత కలిగిన రోజు మాత్రమే కాదు, ఇప్పటికీ చర్చనీయాంశంగానే మిగిలిన రోజు. 1948 సెప్టెంబర్ 17ను తెలంగాణకు విమోచన దినోత్సవం అని, భారత్‌లో విలీనమైన రోజని, తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిన రోజు అని చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. చరిత్రలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి, ప్రాణాలర్పించిన కమ్యూనిస్టుల పాత్రను కనుమరుచేసే కుట్రలు జరుగుతున్నాయి. వాస్తవ చరిత్రను వక్రీకరించి, వక్రభాష్యాలు చెప్పి నేటి తరం తెలంగాణ ప్రజల మనసులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ చారిత్రాత్మక దినాన్ని తమ పార్టీ త్యాగాల ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. వాస్తవంగా జరిగింది ఏమిటి? ప్రజల పూర్తి సహకారం, భాగస్వామ్యంతో జరిపిన సాయుధ పోరాటంతో హైదరాబాద్ రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరిగింది. వారు నిజాంకు, దొరలకు ముచ్చెమటలు పట్టించారు. 1947 ఆగస్టు 15న దేశ స్వాతంత్ర ప్రకటన రావడంతో సంస్థానాలను దేశంలో విలీనం చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. దీంతో నిజాం సంస్థానం స్వాధీనానికి ప్రభుత్వం నడుం కట్టింది. అప్పటికే భయాందోళనలో ఉన్న నిజాం ప్రభువు బెట్టు చేయడంతో పోలీస్ (సైనిక) చర్య అనివార్యమైంది. 1948 సెప్టెంబర్ 17న దేశ హోంశాఖ మంత్రి వల్లభాయ్ పటేల్‌తో రాజీపడి ఏడవ నిజాం తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడు. దీనినే రాజకీయ పార్టీలు రకరకాలుగా వ్యాఖ్యానించడం పరిపాటి అయ్యింది.

### విలీనమూ లేదు.. విమోచనా జరగలేదు!

1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైనట్లు కనిపించినా, అది అసంపూర్ణమే. నిజాం ప్రభువుకు తగిన గౌరవమే దక్కింది. ఆయనకు ఎలాంటి శిక్షా విధించలేదు. ఆయన అరాచకాలు కూడా కొనసాగాయి. విమోచనం జరిగింది, అనుకుంటే నిజాం ఇక్కడి నుండి పారిపోవాలి లేదంటే అతని అధికారాలు, ఆస్తులు జప్తు చేయబడాలి. చేసిన దుర్మార్గాలకు గాను శిక్ష అనుభవించాలి. కానీ అలాంటివేమి జరగలేదు. భారత ప్రభుత్వానికి నిజాంకు మధ్య యథాస్థితి కొనసాగించే ఒప్పందం మాత్రమే కుదిరింది. సర్ఫేఖాస్ భూములు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ఏడవ నిజాం నవాబు ప్రజలను పీడించి కూడబెట్టిన బంగారం, నగలు, వజ్రాలు ఇతర దేశాలకు స్వేచ్ఛగా తరలించబడ్డాయి. అంతేకాదు 1850 జనవరి నుండి 1956 అక్టోబర్ వరకు రాజ్ ప్రముఖ్‌గా రాజభవన్‌లోనే ఉండి అధికారం చలాయించారు. ఆపరేషన్ పోలో తర్వాత1971 వరకూ సంవత్సరానికి 50 లక్షలు రాజభరణంగా నిజాంకు చెల్లించారు. వీటికి పన్ను మినహాయింపు ఇచ్చారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీ దీనిని రద్దు చేసింది. గ్రామాలలో 1948 నాటికి ప్రజల తిరుగుబాటు పెరిగి, కమ్యూనిస్టు పార్టీ బలపడడం భారత ప్రభుత్వం గమనించింది. దీనికి తోడు దున్నే వాడిదే భూమి ప్రాతిపదికగా 10 లక్షల ఎకరాలు ప్రజల స్వాధీనం అయ్యింది. 3000 గ్రామాలలో గ్రామ రాజ్య కమిటీలు ఏర్పడ్డాయి. దీనిని ప్రమాదంగా భావించిన భారత ప్రభుత్వం (కాంగ్రెస్ పాలకులు) నిజాంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతకుమించి విలీనం జరగలేదు. విమోచన అంతకంటే జరగలేదు. అందుకే 1948 సెప్టెంబర్ 17లో జరిగింది ముమ్మాటికి ప్రజా విద్రోహమే.

### ప్రజా విద్రోహ చర్యలు చేపట్టి..

సుదీర్ఘకాలం పోరాడి, రక్తతర్పణం చేసి ప్రజలు సాధించుకున్న హక్కులని కోల్పోయారు. స్వాధీన పరచుకున్న భూమి మళ్లీ దొరల పాలయ్యింది. రూమీ టోపీలతో గ్రామాలను వదిలి హైదరాబాద్ చేరిన దొరలు ఖద్దరు టోపీలతో వచ్చి గ్రామాలపై పెత్తనం కొనసాగించారు. ప్రజా విముక్తి కోసం ఏర్పడ్డ సంఘాలు తీవ్ర నిర్భంధాన్ని ఎదుర్కొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ దళాలు భారత సైన్యం తుపాకులకు బలయ్యాయి. నిజాంపై తిరుగుబాటు చేసిన సుమారు నాలుగువేల మంది కిరాతకంగా హత్య చేయబడ్డారు. పౌర ప్రజాస్వామిక హక్కులు అడుగంటాయి. హైదరాబాద్ సంస్థానంలో నిజాం, దొరలు, రజాకార్లు చేసిన దురాగతాలపై ఎలాంటి విచారణలు జరగలేదు, ఎలాంటి శిక్షలనూ విధించలేదు. నిజాంపై తిరుగుబాటు చేసి అక్రమ నిర్బంధం పాలైన కవులు, రచయితలు, ఉద్యమకారులను జైళ్ల నుండి విడుదల చేయలేదు. ఇవన్నీ ప్రజా విద్రోహ చర్యలే కదా. అందుకే తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమని నినదించక తప్పదు.

### ఉనికే లేని పార్టీల ఆర్భాటమే జాస్తి!

సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రతిపాదనలు కూడా వస్తున్నాయి. దీని కోసం ఈ ఉద్యమంతో ఏ సంబంధం లేని రాజకీయ పార్టీలు హడావిడి చేయడం ఆశ్చర్యం గొలిపే విషయం. ఈ సందర్భంలో నిజాంతో ఒప్పందం చేసుకున్న కేంద్రంలో ని జాతీయ ప్రభుత్వం కూడా ద్రోహంలో భాగస్వామనే చెప్పాలి. బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ వంటి పార్టీల విషయానికి వస్తే ఆ ఉద్యమ సమయానికి ఈ పార్టీలు మనుగడలోనే లేవు. కానీ వీటి ఆర్భాటమే మరీ ఎక్కువగా ఉంది. చరిత్రను ఎప్పుడూ వాస్తవిక దృష్టి తోనే చూడాలే తప్ప, తమదైన దృష్టితో చూడరాదు.

# ఎస్‌జీటీలపై వివక్ష ఇంకెన్నాళ్లు..




తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపైన అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యావ్యవస్థకు పునాది అయినా ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీకరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరిని అటు ప్రభుత్వం, ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం, ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉండాలనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథమిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టుల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు. గ్రామంలోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయిందని ఆ బడి మూసివేసే పరిస్థితి వస్తున్నది. ఇలా రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317జీవో, ఇటీవల జరిగిన బదిలీల వల్ల రాష్ట్రంలో 20% పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధనలు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పనిభారం తగ్గించాలని ఎస్‌జీటీ ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

### పదోన్నతులలో తీవ్ర అన్యాయం!

పాఠశాల విద్యావ్యవస్థలో 65 వేల పైగా ఉన్న ఎస్జీటీలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించి వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతి వస్తే ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు మాత్రం 20-25 ఏండ్లు గడిచిన పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో వచ్చే నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్‌జీటీలు కోల్పోయారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ.125 అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇవ్వడం తమను అత్యంత దారుణంగా అవమానించడమే అని ఎస్‌జీటీలు వాపోతున్నారు. అలాగే ఇటీవల జరిగిన పండిత పీఈటీ అప్‌గ్రేడేషన్‌లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వలన ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు.

### ప్రతి పీఆర్సీలోను అన్యాయమే..!

రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్యా అర్హతలు కలిగి పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్‌జీటీలకు వేతన వ్యత్యాసం అంతకంతకు పెరుగుతున్నది. 2010 పీఆర్సీలో ఎస్‌జీటీలకు రూ. 10,900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14,860గా ఉంది. కానీ 2015 పీఆర్సీలో ఎస్‌జీటీలకు జీతం రూ. 21,230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 28,940కి పెరిగినది. 2020 పీఆర్సీలో ఎస్‌జీటీల జీతం రూ. 31,040కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ. 42,300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండవ వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏల జీతం 77 వేలకు పైగా ప్రతిపాదించగా ఎస్జీటీల వేతనంను కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. వీరికి ఇటు సంఘాలు అటు ప్రభుత్వం వేతన స్థిరకరణలో తీవ్ర అన్యాయం చేస్తున్నాయి.

### ఓటు హక్కు కల్పించాలి!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. కావున మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. అలాగే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ల వేతన వ్యత్యాసం తగ్గించి పీఆర్సీలో బేసిక్ జీతం పెంచాలి. 12 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఎస్‌జీటీ ఉపాధ్యాయుడికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎస్‌జీటీకి జీహెచ్‌ఎం హోదా ఇవ్వాలి. విద్యా హక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ఎస్‌జీటీల పనిభారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించాలి. ఎస్‌జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్.ఎల్.ఎన్, సీసీఈ కార్యక్రమాలను రద్దు చేయాలి. పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు.

# మణిపూర్ బాధ్యతలకు కేంద్రం తిలోదకాలు




మణిపూర్‌లో జాతి ఘర్షణలు ప్రజ్వరిల్లి ఇప్పటికి 16 నెలలు గడచిపోయాయి. వీటిలో 250 మందికి పైగా మరణించగా మరి ఎంతోమంది హింసాకాండలో గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా బతుకుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణకు దారి తీసిన మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనాయి. పరిస్థితి మరింత దిగజారి జాతి విభజన మరింత తీవ్రం కావడానికి దారి తీశాయి. కేవలం కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మెయితీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60,000 మంది కేంద్ర పోలీసు బలగాలు పనికి వస్తున్నాయి. గత 15 రోజుల్లో పరిస్థితి గణనీయంగా దిగజారింది. పశ్చిమ జిల్లాలో మెయితీలు ప్రధానంగా వుండే ప్రాంతం కౌత్రుక్‌లో సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇద్దరు వ్యక్తులు చంపివేయబడగా డ్రోన్ దాడిలో తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక కొందరు కుకీ తీవ్రవాదులు ఉన్నారని సందేహాలున్నాయి. అలాగే మరో ప్రాంతంలో ఒక రాకెట్ దాడి కూడా జరిగింది. సెప్టెంబర్ ఆరున జిరిబాం జిల్లాలో ముగ్గురు సాయుధ తీవ్రవాదులతో సహా ఐదుగురు చంపబడ్డారు. రెండు రోజుల తర్వాత పశ్చిమ ఇంపాల్ జిల్లాలోని మెయితీ ప్రాంతం దాటి మధ్యంతర ప్రదేశంలోకి ప్రవేశించినందుకు కుకీ మూలాలు గల ఒక మాజీ సైనిక ఉద్యోగిని కొట్టి చంపారు.

### అసలు సమస్య

వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేదు. తాజాగా ఈ హింసా ప్రజ్వలన తర్వాత ఇంపాల్ తదితర జిల్లాల్లో తీవ్ర స్థాయిలో విద్యార్థుల నిరసనలకు కారణమైంది. భద్రత సలహాదారును, డిజిపి ని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. కుకీ తీవ్రవాదులతో ఆపరేషన్ నిలుపుదల ఒప్పందాన్ని (ఎఒఒ) రద్దు చేయాలనే ఉమ్మడి కమాండ్ కంట్రోల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని వారు కోరుతున్నారు. పోలీసులతో ఘర్షణలు ఇంపాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్, మొబైల్ డేటా కూడా నిలిపివేయ బడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు, అలాగే చీలికల మధ్య శాంతిని కాపాడటానికి భద్రత బలగాలపై అతిగా ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఒక అనివార్యమైన స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను, ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతున్నాయి. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబడుతున్నాయనే ఆందోళన మరింత పెరిగింది. ఇది జాతీయ భద్రతకు ముప్పు అవుతుంది.

### ముఖ్యమంత్రి పాక్షిక వైఖరి

కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలనే డిమాండ్ ముఖ్యమంత్రి ఎన్.బిరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు మొదలవవచ్చు. తిరుగుబాటును అణచివేయటానికి సైన్యాన్ని మోహరించే పరిస్థితీ రావచ్చు. మెయితీ తెగ వారికి గిరిజన ఎస్టీ ప్రతిపత్తి కల్పించాలనే కోర్కెతో మొదలైన ఆందోళన, దానికి కుకీ-జో తెగల వారి నుంచి వచ్చిన ప్రతికూల స్పందన, ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ పాక్షిక పాత్ర వహించడం వల్ల మరింత తీవ్రతరమైంది. ఆయన కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహిస్తున్నారు. ఇటీవలనే బయిటకు వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి మాట్లాడుతున్నట్టు పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉన్నట్లు ఆ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. బిరేన్ సింగ్ ముఖ్యమంత్రిగా నిష్పాక్షిక వైఖరి అనుసరించకపోవటమే సమస్యకు మూల కారణం.

### కేంద్రం, బిజెపి బాధ్యతా రాహిత్యం

మోడీ ప్రభుత్వం, బిజెపి కేంద్ర నాయకత్వం ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా అతన్నే పదవిలో కొనసాగిస్తున్నారు. రాజకీయ స్థాయిలో చూస్తే బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్ లు మెయితీ తీవ్రవాద జాతిదురభి మానానికి మరింత ఆజ్యం పోయడానికే పాల్పడుతున్నాయి. ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబా ను రాజ్యసభ సభ్యుడిని చేయటమే ఇందుకు నిదర్శనం. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభన అన్ని తరగతుల వారిలోనూ తీవ్రవాదాన్ని మరింత బలోపేతం చేయడానికి కారణమైంది. ప్రధాని నరేంద్ర మోడీ గత 16 నెలల్లో ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదంటే మణిపూర్ పట్ల కేంద్ర బాధ్యతను విస్మరించటం ద్వారా మరింత పచ్చిగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగాలి. ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభించటం జరగాలి. శాంతియుత సాధారణ పరిస్థితులను సృష్టించే వాతావరణం కావాలి. అన్ని జాతుల, పౌరుల హక్కులు రక్షించబడాలి. మణిపూర్‌లో ఈ రోగగ్రస్త భాగాన్ని శస్త్ర చికిత్సతో దేహం నుంచి తొలగించకపోతే అది మొత్తం ఈశాన్య భారతంలోనే చాలా తీవ్రమైన పర్యవసానాలకు దారితీస్తుంది.

[8:43 AM, 9/20/2024] Shasana Sabha Bturo rajesh goud Hyd: TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867[8:44 AM, 9/20/2024] Shasana Sabha Bturo rajesh goud Hyd: Published fromHyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,[8:44 AM, 9/20/2024] Shasana Sabha Bturo rajesh goud Hyd: PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918